# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 19, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -18- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

జేమ్స్ కోమీ తన హత్యకు కుట్ర పన్నారని ట్రంప్ ఆరోపణ

'86 47' కోడ్‌తో కోమీ ఇన్‌స్టా పోస్ట్... ఆ తర్వాత డిలీట్



కోమీ ఒక "బ్యాడ్ కాప్" అని ట్రంప్ ఘాటు విమర్శ

## భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

పహల్గామ్ ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం



వణికిపోయిన దాయాది పాకిస్థాన్ అయితే, తమకు జరిగిన నష్టం జరగలేదని ఇన్నాళ్లు బుకాయించిన పాక్ భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని తాజాగా చెప్పిన పాక్

## కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో

కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల

ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం



కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే

# ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

- ప్రతీనెల 3వ శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు పిలుపు
- ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలి
- అన్ని నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం
- ప్రపంచం గర్వించేలా యోగా డే నిర్వహిస్తాం..
- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం






కర్నూలు: రైతన్నలకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. కేంద్రం ఇచ్చే కిసాన్ సొమ్ములకు సరిసమానంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్నారు. కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌కు సీఎం వెళ్ళారు. అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించండని ఈ సందర్భంగా చంద్రబాబు రాష్ట్రప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు.. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని ప్రజలకు సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతి మూడో శనివారం శుభ్రతపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మెచ్చుకునేలా రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు చంద్రబాబు చెప్పారు. కర్నూలులోని రైతుబజార్‌ను రూ.6 కోట్లు కేటాయించి ఆధునీకరిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. కర్నూలు ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా ఏం మాట్లాడారంటే.. "రాష్ట్రంలో 125 రైతు బజార్‌లు ఉన్నాయి. కాలక్రమంలో వాటిపై దృష్టి

మిగతా..2లో

## దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం



- తెనాలిలో వివిధ కార్యక్రమాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్న వైనం
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు

## కేంద్రం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

అసదుద్దీన్ ఒవైసీ

- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచేందుకు భారత్ చర్యలు
- విదేశాలకు వెళ్లనున్న అఖిలపక్ష ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయంగా బహిర్గతం చేయడమే లక్ష్యం

హైదరాబాద్: పాకిస్థాన్‌పై దౌత్యపరమైన యుద్ధాన్ని కొనసాగించేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌పై మరింత ఒత్తిడి పెంచే లక్ష్యంతో, అఖిలపక్ష ఎంపీల బృందాలను విదేశాలకు పంపాలని నిశ్చయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, ఆ దేశ



నిజస్వరూపాన్ని బహిర్గతం చేయనున్నాయి. ఈ మేరకు మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు చేయగా, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వీటిలో స్థానం కల్పించారు. మే 22, 23 తేదీల్లో ఈ బృందాలు విదేశాలకు

మిగతా..2లో




## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..

రూ. 770 కోట్ల మేర దెబ్బ

పాకిస్థాన్‌కు టర్కీ మద్దతుతో భారతీయుల ఆగ్రహం

టర్కీలో భారతీయ వివాహ వేడుకలు తగ్గుముఖం

సుమారు 90 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్న టర్కీ

## తిరుగుబాటు: ఆమ్ ఆద్మీ పార్టీలో 'కొత్త పార్టీ'!

- ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ ఏర్పాటు
- మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు
- ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్ హిమానీ జైన్ స్పష్టం
- గత రెండున్నరేళ్లుగా మాకు పని లేదు.




ఢిల్లీ: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమి పాలైన తర్వాత ఆ పార్టీలో అంతర్గత పోరు ఒక్కొక్కటిగా బయటపడుతోంది. తాజాగా ఆప్ లో ఎప్పట్నుంచో నివురుగప్పిన నిప్పులో ఉన్న వర్గ పోరు వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు. తమకు అసలు పనే లేదని, ఇంకెందుకు కౌన్సిల్లరుగా ఉండటం అంటూ వారు రాజీనామాలు చేశారు. ఆప్ కు చెందిన 15 మంది కౌన్సిలర్లు రాజీనామాలు చేయడమే కాకుండా కొత్తగా ఓ పార్టీని ఏర్పాటు చేశారు. దీనికి ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్ హిమానీ జైన్ స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా మాకు పని లేదు. కార్పోరేషన్ లో జరగాల్సిన పని ఏదీ జరగలేవు. మేము అధికారంలో ఉన్న సమయంలో కూడా ఏమీ చేయలేదు. కౌన్సిలర్లుగాఉండటం అనవసరం అని భావించే కొత్త పార్టీ పెట్టాం ' అని ఆమె స్పష్టం చేశారు. తాము ఆప్ లో ఉన్నామనే సంగతినే అధ్యక్షుడు కేజ్రీవాల్ మరిచిపోయినట్లున్నారని మరో కౌన్సిలర్ ముఖేస్ గోయల్ వ్యాఖ్యానించారు.




## ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలి

ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదు

హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోంది

# కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం

## మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుంది
- ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం
- 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి
- పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం



హైదరాబాద్: రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు యూనిక్ నెంబర్ లేదా క్యూఆర్ కోడ్ కలిగిన ఒక గుర్తింపు కార్డు జారీ చేసే విధానం అమలులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఆరోగ్య, ఆర్థిక పరమైన వివరాలతో కూడిన డేటా బేస్ తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని చెప్పారు. వి హబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి గారు "విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం"ను ప్రారంభించారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి గారి సమక్షంలో మార్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి.

మిగతా..2లో



## ప్రపంచానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా ఉండాలి

డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం

138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉంది

హైదరాబాద్: డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు

## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..
# రూ. 770 కోట్ల మేర దెబ్బ

ఢిల్లీ: పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న టర్కీకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు 'బాయ్‌కాట్ టర్కీ' నిరసన చేపట్టారు. ఈ ప్రభావం టర్కీ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా 'డెస్టినేషన్ వెడ్డింగ్స్' ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్రంగా పడనుంది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు టర్కీ ఒక ప్రధాన ఆకర్షణగా మారింది. అక్కడి ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు టర్కీలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ "భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం టర్కీకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోంది" అని తెలిపారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 25 కోట్లు) వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 68 కోట్లు) వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ టర్కీ పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది టర్కీలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల టర్కీ సుమారు 90 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 770 కోట్లు) ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. టర్కీతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు టర్కీ నుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా టర్కీ కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు..
# తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

హైదరాబాద్: పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎన్టీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణ ముహూర్తం ప్రకటన

హైదరాబాద్: తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. రేవంత్ ఏడాది పాలన పూర్తి చేసుకు న్న సమయంలోనే మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరిగింది. అయితే, సమీకరణాలు.. ఎంపిక విషయంలో స్పష్టత లేకపోవటంతో వాయిదా పడింది. అప్పట్లోనే మంత్రులుగా పేర్లు ఖరారైనట్లు ప్రచారం సాగింది. ఇక, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర వేసింది. కొత్తగా అవకాశం ఇవ్వాల్సిన పేర్లను ఖరారు చేసింది. ప్రస్తుత మంత్రివర్గంలో ఒకరిని తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. పలువురి శాఖల్లో మాత్రం మార్పులు జరగనున్నాయి.

టీపీసీసీ చీఫ్ వెల్లడి

మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని స్పష్టం చేసారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసు పెడతామని హెచ్చరిం చారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇక, మంత్రివర్గ విస్తరణ పైన హైకమాండ్ వద్ద ఇప్పటికే చర్చలు జరిగాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు పైన రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. కాగా, రాజగోపాల్ తో పాటుగా వివేక్ కు పార్టీలో చేరే సమయంలోనే హామీ ఇచ్చిన విషయాన్నినేతలు గుర్తు చేసారు. నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి పేరు ఖాయంగా కనిపిస్తోంది.అదిలాబాద్ నుంచి గడ్డం వినోద్ కు మంత్రి పదవి ఇస్తారనే ప్రచారం సాగుతోంది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సైతం మంత్రి పదవి పైన ఆశలు పెట్టుకున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండటంతో.. రాజ గోపాల్ కు ఇప్పుడే ఛాన్స్ ఇస్తారా లేదా అనేది చూడాలి. రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలో ఒకరికి మంత్రి పదవి ఖాయమని చెబుతున్నారు. ముదిరాజ్ వర్గానికి మంత్ రివర్గంలో అవకాశం ఇస్తే మహబూబ్ నగర్ కు చెందిన శ్రీహరి పేరు రేసులో ఉంది. ఇక..సీఎం వద్ద పలు కీలక శాఖలు ఉన్నాయి. విద్య, హోం, గనులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలు ఉన్నాయి. దీంతో..కొత్తగా వచ్చే వారికి ఈ శాఖలు కేటాయిస్తారనే అంచనాలు ఉన్నా...ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో కొందరి శాఖల సర్దుబాటు ఉంటుందనే వాదన కాంగ్రెస్ నేతల్లో వినిపిస్తోంది.

# ఆ అరెస్టుల వెనుక కుట్ర కోణం
## కేసులు పెట్టి అరెస్టులు చేస్తే బెదిరిపోయేది లేదు

గుంటూరు: కేసులు పెట్టి అరెస్టులు చేస్తే బెదిరిపోయేది లేదని.. వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి వైఎస్ జగన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్‌సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

ఢిల్లీ: ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడితో అమాయకులైన 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ముష్కరులపై ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)తో పాటు పాకిస్థాన్‌లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు విరుచుకుపడ్డాయి. శత్రువుల కీలకమైన వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, భారత్ దాడులతో తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పైగా విజయం సాధించామని బుకాయించిన దాయాది పాకిస్థాన్ ఎట్టకేలకు నిజం ఒప్పుకుంది. భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని తాజాగా ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ నిజం బయటపెట్టారు. శుక్రవారం రాత్రి ఓ సభలో మాట్లాడుతూ... "మే 9-10 మధ్య అర్ధరాత్రి భారత్ దాడులు ప్రారంభించిన తర్వాత తెల్లవారుజామున 2.30 గంటలకు ఆర్మీ చీఫ్ జనరల్ మునీర్ నాకు కాల్ చేసి భారత్ బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని చెప్పారు. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు ఇతర ప్రాంతాలు దాడికి గురయ్యాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఏ స్థాయికి వెళ్లిందో అప్పుడే అర్థమైంది. ఆ సమయంలో పాక్ వైమానిక దళం సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించింది. మన ఎయిర్‌ఫోర్స్ దీటుగానే బదులిచ్చింది" అని పాక్ ప్రధాని వ్యాఖ్యానించారు.

# కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

ఢిల్లీ: దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

# కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం




మొదటి పేజి తరువాయి

"రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు వెళుతున్నారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించింది. తెలంగాణ, వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధంచాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. ఆ లక్ష్య సాధనలో భాగంగానే మహిళలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు 5 వేల రూపాయల మేరకు ఆదా అయింది. ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టింది. ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం. 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం. రూ. 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం. పాఠాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం. ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం. ఇలా ప్రతి చోటా, ప్రతి సందర్భంలోనూ మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం. గతేడాది 20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తే ఒక్క రూపాయి కూడా ఎగవేయకుండా ఎంతో ఆర్థిక క్రమశిక్షణతో తిరిగి చెల్లించారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఇస్తున్న గుర్తింపు కార్డు స్థానంలో ఒక యూనిక్ ఐడీ కార్డు జారీ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టాలి. ముఖ్యంగా మహిళలకు అవసరమైన హెల్త్ చెకప్ చేయించడం, హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయించడం, ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సహాయం అందించడం కాదు. వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా సహాయం అందించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున సభ్యులను మహిళా సంఘాల్లో చేర్పించాల్సిన అవసరం ఉంది. ఆడబిడ్డలు వ్యాపారాల్లో నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిలబడుతాయి. 1967 లో చైనాతో, 1971 లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సందర్భంగా ఇందిరా గాంధీ గారు మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుంది" అని సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ రెడ్డి గారు, వీహబ్ ప్రతినిధులు, వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం




మొదటి పేజి తరువాయి

"రాష్ట్రంలో 125 రైతు బజార్లు ఉన్నాయి. కాలక్రమంలో వాటిపై దృష్టి పెట్టలేదు. వీటిని ఆదర్శ రైతు బజార్లుగా తయారు చేస్తాం. 175 నియోజకవర్గాల్లో 175 రైతు బజార్లు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర, ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు అందిస్తాం. మూడో శనివారం ఎవరూ ఆఫీసుల్లో పని చేయొద్దు. ఆఫీసును శుభ్రం చేసి పచ్చని చెట్ల కింద విశ్రాంతి తీసుకోవాలి. వైజాగ్‌లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవంను ప్రపంచం మెచ్చేలా యోగా డే నిర్వహిస్తాం. సెల్ ఫోన్ ప్రభావం వల్ల పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారు. యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారు." అని చంద్రబాబు అన్నారు "ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి ఒక్కటీ విలువైనది. తడి చెత్త, పొడి చెత్త కాన్సెప్ట్‌ను తీసుకొచ్చి పవర్ గ్రిడ్‌కు శ్రీకారం చుట్టాను. ప్రస్తుతం ఇవి రెండు ఉన్నాయి. గత ప్రభుత్వం 84 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసింది. మంత్రి నారాయణకు అక్టోబర్ రెండో తేదీ నాటికి ఆ చెత్తను తొలగించాలని ఆదేశించా. ఇప్పటి వరకూ రోడ్లపై 54 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. మెప్మా డ్వాక్రా సంఘాలను సమన్వయం చేస్తా. సుధారాణి అనే మహిళ మిద్దె తోటలపై ప్రపంచ వ్యాప్తంగా విప్లవం తీసుకొచ్చారు. డ్వాక్రా సంఘాల ద్వారా ప్రపంచానికి ఆడ బిడ్డల శక్తి ఏమిటో తెలియజేశాం. చెత్త నుంచి కంపోస్టు ఎరువులను తయారు చేసి రైతులకు సప్లై చేసే బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నా." అని చంద్రబాబు తెలిపారు. "జపాన్‌లో రోడ్లపై ఎక్కడా చెత్త కనపడదు. రోడ్లపై ఉన్న పేపర్లను ఇంటికి తీసుకెళ్లి డస్ట్ బిన్‌లో వేయడం సామాజిక బాధ్యత. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా చెరువులు శుభ్రం చేసి చెరువు చుట్టూ పచ్చదనం ఉండేలా చూస్తాం. అనంతపురం జిల్లాలో ఓడిఎఫ్ గ్రామాలు సక్సెస్ అయింది. దేశంలోనే ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో త్వరలో పేదల సేవలో అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా. త్వరలోనే దీపం పథకం లబ్ధిదారులకు డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తాం. డిఎస్సీ ద్వారా 16500 ఉద్యోగాలు స్కూల్‌లు ఓపెన్ చేసే లోపు పూర్తి చేస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం ఇస్తాం. అని చంద్రబాబు చెప్పారు. "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తా.. కానీ ప్రజలకు కష్టాలు రానివ్వను. కేంద్రం రైతులకు ఇచ్చే అమౌంట్కు సమానంగా మూడు విడతల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తాం. ఆగస్టు 15న ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. నేను రాయలసీమ బిడ్డనే. రాయలసీమను రతనాల సీమ చేయడమే నా లక్ష్యం. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ సంస్కృతి ఉండేది. దానిని కూకటివేళ్లతో పెకిలించా. దీనివల్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడింది. రాయలసీమ నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు లేవు. త్వరలోనే ఓర్వకల్లు మండలంలోని గ్రీన్ ఎనర్జీ సంస్థ నుంచి దేశ వ్యాప్తంగా కరెంటు సరఫరా కానుంది... మండు వేసవిలో కూడా రాయలసీమ చెరువుల్లో నీరు నిండుగా ఉంది. ఇది నా చొరవ. పోలవరం - బనకచర్ల అనుసంధానం గేమ్ చేంజర్ కానుంది. దీని ద్వారా రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీళ్లు, రైల్వే ట్రాక్ తీసుకొచ్చే బాధ్యత నాది. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 16 వార్డుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

# నా హత్యకు కుట్రపన్నాడు
# ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

అమెరికా : ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేమ్స్ కోమీ ఒక 'బ్యాడ్ కాప్' (చెడ్డ పోలీసు అధికారి) అని ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జేమ్స్ కోమీ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో '86 47' అనే కోడ్‌ను పోస్ట్ చేసి, ఆ తర్వాత దానిని తొలగించారు. ఈ కోడ్‌కు "అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం'' అనే అర్థం వస్తుందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ స్పందిస్తూ, "ఆ కోడ్ అర్థం జేమ్స్ కోమీకి కచ్చితంగా తెలుసు. నన్ను హత్య చేయాలనేది అతని ఉద్దేశమని స్పష్టమవుతోంది. కోమీ సమర్థుడు కాకపోవచ్చు, కానీ ఆ కోడ్ అర్థం చేసుకునేంత తెలివి అతనికి ఉంది. దేశాధ్యక్షుడిని చంపాలని కోమీ పిలుపునిచ్చాడు" అని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలపై జేమ్స్ కోమీ స్పందించారు. తాను బీచ్‌లో షెల్స్ చిత్రాన్ని పోస్ట్ చేశానని, అధికారులు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఆ నంబర్లను హత్యలకు ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని, అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు రావడంతోనే పోస్ట్‌ను డిలీట్ చేసినట్లు కోమీ వివరణ ఇచ్చారు. కోమీ పోస్ట్‌పై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కోమీని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, గతంలోనూ డొనాల్డ్ ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో పెన్సిల్వేనియాలో దుండగుడి కాల్పుల్లో ట్రంప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఫ్లోరిడాలో గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి తుపాకీతో ఫెన్సింగ్ వద్దకు రావడం, మరో సమావేశం సమీపంలో ఏకే-47తో ఓ వ్యక్తిని అరెస్టు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్‌కు భద్రతను భారీగా పెంచారు. తాజా పరిణామాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది.

## కేంద్రం అప్పగించిన బాధ్యతను
# సమర్థవంతంగా నిర్వర్తిస్తా

మొదటి పేజి తరువాయి

ఈ బృందాలు విదేశాలకు బయలుదేరనున్నాయి. ఈ బృందాలు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నాయి. తెలంగాణ నుంచి ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కూడా ఒక బృందంలో చోటు దక్కింది. ఆయన బీజేపీ నేత బైజయంత్ జే పాండా నేతృత్వంలోని బృందంలో సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఈ బృందంలో నిషికాంత్ దుబే, ఫంగ్నోన్ కొన్యాక్, రేఖ శర్మ, సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. వీరు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ అవకాశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, "ఇది దేశానికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యత. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తున్న తీరును అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంతు కృషి చేస్తాను. అంతర్జాతీయ స్థాయిలో పాక్ నిజస్వరూపాన్ని బయటపెడతాం" అని తెలిపారు. ఈ పర్యటన పార్టీలకు అతీతమైనదని, బయలుదేరే ముందు మరింత వివరణాత్మక సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు.. రష్యా కీలక సూచన

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు తమ విభేదాలను పరిష్కరించుకునేందుకు చర్చల మార్గాన్ని ఎంచుకోవాలని రష్యా సూచించింది. ఇదివరకే అమెరికా, చైనా వంటి దేశాలు ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, తాజాగా రష్యా కూడా ఈ జాబితాలో చేరింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని తాము ఆశిస్తున్నట్లు రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తెలిపారు. "భారత్, పాకిస్థాన్ ప్రత్యక్షంగా శాంతి ఒప్పంద చర్చలు జరపాలి. ఈ విషయంలో ఇరు దేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. గతంలో 'ఆపరేషన్ సిందూర్' అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ఇప్పటికీ కొనసాగుతుండటాన్ని అమెరికా స్వాగతించింది. ఇరు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని అనుసరించడాన్ని అభినందిస్తున్నామని అమెరికా అధికారులు వ్యాఖ్యానించారు. ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు కూడా ఆకాంక్షించారు. మరోవైపు, భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్‌కు మద్దతు ప్రకటించిన చైనా కూడా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను సమర్థించింది. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది.

### ఉగ్రవాదం పైనే... భారత్ స్పష్టీకరణ

ఈ అంతర్జాతీయ సూచనలపై భారత్ స్పందిస్తూ, పాకిస్థాన్‌తో చర్చలు ద్వైపాక్షికంగానే జరుగుతాయని, అయితే ఆ చర్చలు ప్రధానంగా ఉగ్రవాదం పైనే ఉంటాయని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో చర్చలకు పాకిస్థాన్ కూడా సుముఖత వ్యక్తం చేసింది. శాంతి స్థాపన కోసమే ఈ ప్రతిపాదన చేస్తున్నామని, అయితే కశ్మీర్ అంశాన్ని కూడా చర్చల్లో తప్పనిసరిగా చేర్చాలనేది తమ షరతు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

## ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. ఇవాళ సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

## దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను
## తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

అమరావతి: భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధి లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి శ్రీ కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పై అవగాహన పెంచుకోవాలని... మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్ లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. మార్పు ఒక్క రోజు కోసం కాదని నిరంతరం ప్రక్రియలా కొనసాగాలన్నారు. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు.

## : జిజిహెచ్ లో హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమావేశం.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, జిజిహెచ్ లో ఉన్న సమస్యల పరిష్కారం నిమిత్తం స్థానిక ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక జిజిహెచ్ లోని నాట్కో సెమినార్ హాలులో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో యుద్ధ ప్రాతిపదికన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఈ హెచ్ డి ఎస్ మీటింగ్ ఏర్పాటు చేశాము. అదనంగా మరో



60 ఏసీలు కావాలని వైద్యులు కోరారు. శంకర్ విలాస్ నిర్మాణంలో భాగంగా కొంత తొలగించిన ప్రహరీ కూడా నిర్మాణం చేయించాల్సి ఉంది. వీల్ చైర్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్స్ ను కూడా సిద్ధం చేయాలని ఆస్పత్రి వర్గాలు కోరాయి. 150 బెడ్లు ఉన్న క్యాన్సర్ హాస్పిటల్ ను విస్తృతం చేస్తున్నారు. అందుబాటులోనే నాట్కో సెంటర్ క్యాన్సల్ లెవెల్ వన్ హాస్పిటల్ గా అభివృద్ధి చెందుతుంది తులసి రామచంద్ర ప్రభు గారు అందించిన సర్వీసు బ్లాక్ కు కూడా త్వరలో శంస్థాపన చేయబోతున్నాము. అందుబాటులోకి రాబోతుంది. మొత్తంగా చూస్తే జిజిహెచ్ చాలా మెరుగవుతుంది. బయట నుంచి ఫుడ్ అనుమతించకుండా ఇక్కడే 100% ఫుడ్ ను అందజేస్తున్నాము. ఎవరైనా దాతలు ఉచితంగా ఆహారాన్ని అందించాలనుకుంటే వాటికి బదులుగా వీల్ చైర్ తదితర సౌకర్యాలకు సహకారం అందిస్తారని ఆశిస్తున్నాము. స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నజీర్ అహ్మద్ హాస్పిటల్ ను హెచ్ ఆర్ డి ఎస్ ను కో-ఆర్డినేట్ చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నజీర్ అహ్మద్, బి రామాంజనేయులు, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ , జిజిహెచ్ సూపరిండెంట్ ఎస్ఎస్వి రమణ డిఎం అండ్ హెచ్ ఓ కే విజయలక్ష్మి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరంలో అనధికార విద్యుత్ కోతలు...
## కరంట్ ఎప్పుడు ఉంటుందో?
## ఎప్పుడు ఉండదో ? తెలియని స్థితిలో గృహ యజమానులు...

( జనం రిపోర్టర్ ) : కరెంట్ బిల్లులు కట్టడంలో ఒక్క రోజు ఆలస్యం అయిన అదనపుచార్జీలపేరుతోప్రజలనుంచి వసూళ్లు...బిల్లు కట్టిని గృహాల వద్దకు వెళ్లి హడవిడిచేసే సిబ్బంది అధికారులు ఇలాంటి అనధికార కోతలపై ఎందుకు దృష్టి పెట్టరని ప్రశ్నిస్తున్న వినియోగదారులు ...వినియోగదారుల నుంచి ఎలా ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారో అలాగే వినియోగదారుల కు నాణ్యమైన కరంట్ ఇవ్వడంలో మాత్రం దృష్టిసారించని ఉన్నతాధికారులు అధికారులు...ముఖ్యంగా గత నెల రోజులుగా ఎండలకు తట్టుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్న వృద్ధులు,మహిళలు...మల్లికార్జున పేట, భారత్ పేట ప్రాంతాల్లో ఇష్టానుసారంగా కోతలు విడిస్తున్నా విద్యుత్ శాఖ...గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఇదే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యుత్ వినియోగదారులు...చిన్న వానపడినా, చిన్న గాలి వీచినా విద్యుత్ అంతరాయం తో స్థానికుల విలవిల..మొన్న రాత్రి పడిన భారీ వర్షం, ఈదురు గాలులతో నిన్న మధ్యాహ్నం సమయం వరకు విద్యుత్ లేకకుండా చేసిన అధికారులు...నేడు మరల కరెంట్ కోతలు విధించి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న విద్యుత్ శాఖ సిబ్బంది...ప్రతి శనివారం మైంటైన్స్ పేరుతో ఉదయం7గం. ల నుంచి సాయంత్రం 3గం. ల వరకు విద్యుత్ కోతలు ఇప్పట్టికైనా విద్యుత్ శాఖ మంత్రి అనధికార విద్యుత్ కోతలపై దృష్టి పెట్టకపోతే రాబోయే రోజుల్లో ప్రజల స్పందన చాలా వ్యతిరేకంగా ఉంటుందని భావించాలి...జిల్లాలో ఉన్న విద్యుత్ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, అనధికార విద్యుత్ కోతలపై దృష్టి పెట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్న వినియోగదారుల సంఘం.

## భారత సైన్యానికి ఔన్నత్యాన్ని చాటుదాం.
## ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



రాజవొమ్మంగి,రంపచోడవరం మే 17 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరంలో ఆదివారం భారత సైన్యానికి సంఘీభావంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ లు కుల మతాలకు, పార్టీలకు అతీతంగా నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు వేద పండితులకు, దైవజనులకు,ఇమాములకు ప్రత్యేక ఆహ్వానాన్ని తెలియజేస్తూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని మరొకసారి నిరూపిస్తూ ప్రజలు కదలి రావలసినదిగా ఆమె పేర్కొన్నారు భారతదేశ సైన్యం ఔనత్యాన్ని చాటుదాం అని తెలియజేశారు ఆదివారం మధ్యాహ్నం 3:30 గంటలకు,స్థలం రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సాయి నగర్ సెంటర్ వరకు,తదుపరి అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించబడునని ఆమె తెలిపారు.

## పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీ కొప్పినీడి వీరభద్రరావు గారి 60వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంటకు చెందిన కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ కొప్పినీడి వీరభద్రరావు గారి 60వ జయంతిని పురస్కరించుకొని, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా నిర్వహించిన స్మృతికార్యక్రమం లో భాగంగా నలుగురు నిరుపేదలకు మంచి భోజనం అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హోప్స్ ఫౌండేషన్ సహకారంగా, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ నేరుగా భోజనాన్ని అందజేసింది. ఇదే రోజు ఫోక్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ జీవనోపాధికి అష్టకష్టాలు పడుతున్న నిరుపేదలకు ఉచిత అన్నదానం నిర్వహించడం జరిగింది. సేవే మానవతకు ప్రతిరూపమన్న సూత్రంతో సాగిన ఈ కార్యం ప్రతి ఒక్కరినీ ప్రేరేపించేలా నిలిచింది. దాతృత్వం, దయార్ద్రత, సమాజం పట్ల బాధ్యతను చాటిన వీరభద్రరావు గారి కుటుంబ సభ్యులు అందరికి హృదయపూర్వక అభినందనలు.

## : శంకర్ విలాస్ ఆర్ఓబి బాధితులకు చెక్కుల పంపిణీ



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : శంకర్ విలాస్ ఆర్.ఓ.బి నిర్మాణంలో భాగంగా భూసేకరణకు సహకరించిన యజమానులకు చెక్కుల పంపిణీ, అమృత 2.0 పథకం గోరంట్ల వాటర్ స్కీం కో విడుదలైన రూ. 362.23 కోట్ల నిధుల గురించి గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు పాల్గొన్నారు.

### పెమ్మసాని గారి కామెంట్స్.

గుంటూరు నగరంలో ముఖ్యంగా ఈ మూడు ప్రాంతాలకు తాగునీటి సరఫరా అత్యవసరంగా కావాలి. ఈ ఏరియాలకు నీరు అందించడానికి కూటమి ప్రభుత్వం రూ. 362.23 కోట్లను విడుదల చేసింది. ఇందులో గోరంట్ల పైప్ లైన్ ఏర్పాటుకు గాను అమృత 2.0



నుంచి 331.10 కోట్లు, అలాగే అమృత్వ పాయింట్లో కింద ఉన్న లేఔట్లకు వాటర్ సప్లై నిమిత్తం 32.13 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించింది. విలీనమైన గ్రామాలకు గాను రూ. 258 కోట్లు త్వరలో మంజూరు అవ్వబోతున్నాయి. ప్రస్తుతానికి ప్రకారం 2020 ఆరు నాటికి 1,06,5000 మంది జనాభా, 241 నాటికి 1,48,1000 మంది జనాభా, అలాగే నగర్ కార్పొరేషన్ పరిధిలో 2056 నాటికి 2,45,000 మంది జనాభా గుంటూరులో నివసిస్తారు అన్న అంచనాలను అధికారులు నిర్వచిస్తున్నారు. లి అందుకు అనుగుణంగా ప్రస్తుత ట్రీట్మెంట్ కెపాసిటీ 157.20 ఉండగా, 169 ప్రస్తుత డిమాండ్ ఉంది. అయితే భవిష్యత్తులో అదనంగా 138 లు అవసరం అవుతాయి. కృష్ణా నది నుంచి తీసుకుని అమృత్ 2.0 పథకం ద్వారా నేరుగా గోరంట్ల ఏరియాకు నీటి సరఫరా తీసుకుంటున్నాము. కృష్ణా నది దగ్గర నుంచి ఒక పంపింగ్ మెకానిజంతో పాటు గోరంట్ల వద్ద కూడా మరో మెకానిజం ఉంటుంది. లి నీటి సమస్యను భవిష్యత్తులో మరి ఎప్పటికీ తలెత్తకుండా లేకుండా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు భవిష్యత్తు తరాలకు కూడా ఉపయోగపడేలా ఉండాలనే కృత నిశ్చయంతో ఈ పరిష్కారం చూపిస్తున్నారు. రూ. 360 కోట్లతో గుంటూరు ప్రజల దాహాన్ని తీర్చినటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి శ్రీ నారా లోకేష్ గారికి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ హౌసింగ్ మంత్రి పి. నారాయణ గారికి, శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ పైపులైన్ల పనులు పూర్తి చేయడానికి రెండు సంవత్సరాలు సమయం పడుతుంది. ఈ కాంట్రాక్ట్ సంస్థకు పదేళ్ల నిర్వహణ బాధ్యతను కూడా అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణానికి, భూసేకరణ కు సహకరించిన యజమానులకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని గారు, ఇరువురు ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, బి. రామాంజనేయులు, మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) గారు, తదితరులు కలిసి చెక్కుల పంపిణీని చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, బి. రామాంజనేయులు, జి.ఎం.సి కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని), ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో ఏఐవైఎఫ్ ది కీలక పాత్ర...
## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 17. దేశ అభివృద్ధిలో ఏఐవైఎఫ్ ది కీలక పాత్ర అని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) పెద్దపల్లి అధ్యక్షుడు,కార్యదర్శి అరెపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్య లు ఉద్ఘాటించారు. ఏఐవైఎఫ్ 17వ. జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి నగరంలో మే 15-18 వరకు జరుగుతున్నదని, మొదటి రోజు జరిగిన ర్యాలీ, బహిరంగ సభలో పెద్దపల్లి జిల్లా సమితిగా హాజరు కావడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి అరెపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్య మాట్లాడుతూ... ఏఐవైఎఫ్ 1959వ. సంవత్సరంలో ఏర్పాటైందని దేశానికి భవిత, వెన్నెముక, జవసత్వాలిచ్చే యువత కోసం, దేశానికి ఉజ్వల భవిష్యత్ కోసం గత 66 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటం చేస్తున్న సంస్థ ఏఐవైఎఫ్ అని వారు అన్నారు. వయోజన ఓటు హక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించాలంటూ, ఉద్యమించిన తొలి సంస్థ ఏఐవైఎఫ్ అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధికోసం సమరశీల పోరాటాలు చేసిన సంఘం ఏఐవైఎఫ్ అని కొనియాడారు. 1980 లో ఉద్యోగాలన్నా ఇవ్వండి లేదా జైలుకన్నా పంపండంటూ ఉద్యమించిందని, జాబ్ ఆర్ జైల్ నినాదంతో 1984 లో పార్లమెంట్ ముందు ఏఐవైఎఫ్ నిర్వహించిన భారీ పికెటింగ్ చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు. సేవ్ ఇండియా- ఛేంజ్ ఇండియా నినాదంతో రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటూ కన్యాకుమారి నుంచి భగత్ సింగ్ జన్మస్థలం పంజాబ్లోని హుస్సేనీ వాలా వరకు లాంగ్ మార్చ్ నిర్వహించిందన్నారు. యువతను నిర్వీర్యం చేస్తున్న మద్యం, డ్రగ్స్, ఇతర సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. మద్యం, డ్రగ్ మాఫియాలపై చేసిన పోరాటాలలో ఎంతో మంది కామ్రేడ్స్ అమరులయ్యారన్నారు. సామాజిక చైతన్యం. శాస్త్రీయ దృక్పథం ఈ రెండు ఆలోచనా విధానాలతో ఏఐవైఎఫ్ ముందుకు సాగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే ఏఐవైఎఫ్ 17వ. జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్లోని చారిత్రక, ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఈ మహాసభలు జరుగుతున్నాయి అన్నారు. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా వెయ్యిమంది యువజన ప్రతినిధులు హాజరై, కేంద్రంలో బీజేపీ సర్కారు ప్రజా వ్యతిరేక, యువజన వ్యతిరేక విధానాలను చర్చించనున్నారు. బీజేపీ సర్కారు అమలు చేస్తున్న విభజన రాజకీయాలు, నియంతృత్వ విధానాలు, క్రోనీ కాపిటలిస్టు విధానాలు, కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచే ప్రైవేటీకరణ విధానాలతో, ఈ దేశ సంపదను అతికొద్దిమందికి దోచిపెట్టి దేశ యువతను నిరుద్యోగులను చేసే కుట్రలను ఎదుర్కొనే దిశగా ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. నిరుద్యోగానికి వ్యతిరేకంగా, అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా, ఈ దేశ ప్రజలకు మెరుగైన జీవనం కోసం, దేశాన్ని మతోన్మాదుల నుంచి కాపాడడం కోసం ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు ఈ దేశ యువతకు దిశానిర్దేశాన్ని ఇవ్వనున్నాయన్నారు.

## కూరగాయల మార్కెట్ కబ్జనా...? అనుమతా...? బహుమతా...?



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 17. స్థానిక 31వ. డివిజన్ లోని కూరగాయల మార్కెట్ ఆవరణలో ఈ షాపు, దుకాణం వెలసిన అట్టి మున్సిపాలిటీ స్థలం కబ్జాకు గురైందా...? మున్సిపాలిటీ అధికారులు ఆ షాపు యజమానికి ఆ స్థలంలో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చారా...? లేదా బహుమతిగా వ్రాసిచ్చారా...? అనే చర్చ డివిజన్లో విస్తృతంగా సాగుతోంది. ఈ మార్కెట్ ఆవరణను సొంతం చేసుకోవడం కోసం ఒక నాయకుడు మున్సిపల్ ఎన్నికల అనంతరం యత్నించగా నాటి మున్సిపల్ కమిషనర్ ఈ స్థలం విషయమై విచారణ జరిపి, ఇది మున్సిపాలిటి ఆస్తిగానే నిర్ధారించి ఈ ఆవరణలోకి ఎవరూ కూడా చొరబడకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పటిష్టమైన కాంపౌండ్ వాల్ నిర్మించి రక్షణ కల్పించారు. లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కాంపౌండ్ వాల్ నిర్మిస్తే గతం నుండి చికెన్ వ్యాపారులు అట్టి గోడను ధ్వంసం చేయడమే కాక, ఆవరణను ఎలాగైనా కైవసం చేసుకోవాలనే కుతంత్రంతో ఒక నాయకుడు, ఇలా కూరగాయల మార్కెట్ ఆవరణ అయినా మున్సిపల్ ఆస్తిని చట్ట విరుద్ధంగా గోడను ధ్వంసం చేయడం, ఆక్రమణకు ఎత్నించడం, ప్రస్తుతం కూడా కొందరు చికెన్ వ్యాపారులు ఆవరణను, మున్సిపల్ ఆస్తిని ధ్వంసం చేసి వ్యాపారాలు సాగిస్తుండగా, మున్సిపల్ ఆవరణ ఆక్రమణకు గురవుతున్నా దీనికి రక్షణ కవచం ల వ్యవహరించాల్సిన గత, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు విస్మరించడం వారి బాధ్యతరాహిత్యం, నిర్లక్ష్యం, చేతివాటం, అవినీతి ఏమిటో స్పష్టం అవుతుంది. రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్లకు ప్రాతినిధ్యం వహించే మేయర్ గడిచిన ఐదేళ్ల కాలంలో ఏనాడు కూడా 31 డివిజన్ ను సందర్శించి, ఆ డివిజన్ రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్తు, సౌకర్యాలు, కూరగాయల మార్కెట్ సమస్య తదితర ఏ విషయాన్ని కూడా పట్టించుకున్న పాపాన పోగా, ఆయన అసమర్ధ పాలనకు 31 డివిజనే నిదర్శనం. ఈ 31 డివిజన్లో నెలకొన్న దుస్థితి, అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి, సేవ చేస్తానని హామీలు ఇచ్చి దగా చేసిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం, అసమర్ధత, అవినీతి తదితర ఇటీవల వెలుగు చూస్తున్న అంశాలే ఇందుకు ప్రత్యక్ష సాక్షాలు. ఈ విషయమై రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్న పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ విషయమై స్పందించి, విచారణ జరిపి, నిజానిజాలను నిగ్గు తేల్చి, మున్సిపల్ ఆస్తిని ధ్వంసం చేసిన వారిపైన, ఆవరణ కబ్జా అని కూడా నిర్ధారణ అయితే క్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.



## చెత్త నుండి సంపద సృష్టించాలి
## ప్రత్యేక అధికారి కన్నబాబు.





పొన్నూరు మే 17. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో శనివారం జిల్లా ప్రత్యేక అధికారి, డిఆర్డిఏ కమిషనర్ కే కన్నబాబు డంపింగ్ యార్డ్ ను కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు తో కలిసి పరిశీలించారు. యార్డులో జరుగుతున్న తడి చెత్త పొడి చెత్త ప్రాసెసింగ్, వేస్ట్ మేనేజ్మెంట్ పరిశీలించి త్వరలో నిర్మించబోయే స్వర్ణాంధ్ర పార్క్ స్థలం ను పరిశీలించి కమిషనర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పందుల పెంపకం షెడ్లను వాడుకలోకి తేవాలని సూచించారు.

## హనుమాన్ దీక్షపరులకు మజ్జిగ పంపిణీ



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి పట్టణం లో శనివారం రోజున హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో ఎంతో బ్రహ్మాండంగా నగర సంకీర్తన నిర్వహించడం జరిగింది. నగర సంకీర్తన చేస్తున్న హనుమాన్ స్వాములకి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. గత 4 సంవత్సరాల నుండి ఈ నగర సంకీర్తన రోజు మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జిట్ట కుమార్,మహేశుని మల్లేశం, మహమ్మద్ చాంద్ పాషా, గంగురాజు, రిసీమాన్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశాఖ నగర మేయర్ పీల శ్రీ నివాసరావుని ఘనంగా సన్మానించిన సిటీ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్రికా ప్రతినిధులు



కూటమి ( జనం రిపోర్టర్ ) :ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతనంగా ఎన్నికైనటువంటి నగర మేయర్ పీల శ్రీనివాసరావు గతంలో ఆయన జీవీఎంసీ 98వ వార్డు కార్పొరేటర్ గా ఆయన 98వ వార్డు ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత మేయర్ పదవి ఆయన్ని వరించినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నతమైన సేవలు విశాఖ నగర్ ప్రజలకు అందించాలని కోరుతూ నగర మేయర్ పీల శ్రీనివాసరావు కి అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన సిటీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమంతుల మనోజ్ కుమార్ ఉపాధ్యక్షులు రూప గుణశేఖర్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు..!

## బీట్ ది హీట్ అను థీమ్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



నార్పల ( జనం రిపోర్టర్ ) : వడదెబ్బ వలన కలిగే సమస్యల గురించి మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శనివారం మండల కేంద్రం పరిధిలోని మేజర్ పంచాయతీ కార్యాలయము నుండి గాంధీ సర్కిల్ వరకు బీట్ ది హీట్ అను థీమ్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవగాహన ర్యాలీని సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,



అందులో భాగంగానే వడదెబ్బ వలన కలిగే దుష్పరిణామాలు, నివారణ ఉపయోగాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి, ఈ ఓ ఆర్ డి తెలిపారు. మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మెడికల్ క్యాంపును నిర్వహించి వడదెబ్బ రాకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మన్నీల సుప్రియ, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఈ ఓ ఆర్ డి శైలజారాణి, సచివాలయ సెక్రటరీలు పరశురాం, శ్రీనివాసులు, చరణ్, ఏఎన్ఎంలు లక్ష్మీదేవి, అరుణ, పవిత్ర, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనే కమ్యూనిస్టు ఉద్యమ లక్ష్యం నేదునూరి రాజమౌళి సిపిఐ సీనియర్ నాయకులు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : దేశ సమాజ పరిణామ క్రమంలో ఆదిమ సమాజం బానిస సమాజం భూస్వామ్య సమాజం అంతరించిపోయి పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతుందని తెలిపారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అంతం తోనే సోషలిస్టు వ్యవస్థ నిర్మాణము లక్ష్యంగా కమ్యూనిస్టు ఉద్యమం పురోగమిస్తుంది అన్నారు. ఒక్కశాతంగా ఉన్న పెట్టుబడిదారీ వర్గాన్ని 99 శాతంగా ఉన్న శ్రామికవర్గం వర్గ పోరాటం తీవ్రతరం చేసి దోపిడీ పాలనను కూల్చి సమ సమాజాన్ని సోషలిస్టు వ్యవస్థను నిర్మించుకోవడం అనివార్యమని నేదునూరి రాజమౌళి తెలిపారు. శనివారం రోజున హసన్ పర్తి మండలం వంగపాడు గ్రామంలో దోమ మదున అధ్యక్షతన గ్రామసభ జరిగినది. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా నేదునూరి రాజమౌళి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో 195 దేశాలు ఉండగా చైనా, వియత్నాం, క్యూబా, నేపాల్,అనేక లాటిన్ అమెరికా దేశాలలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఆదేశాలను సోషలిస్టు దేశాలుగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు 809 కోట్ల జనాభాలో 300 కోట్ల మంది ప్రజలు ఎర్ర జెండా పాలన క్షేత్రాలలో ఉండడం గర్వకారణమన్నారు. భారతదేశ ప్రత్యేక పరిస్థితులను వర్గ,కుల, పోరాటాలని జమిలీగా తీసుకెళ్లవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.అనంతరం మెట్టు శ్యాంసుందర్ రెడ్డి సిపిఐ హసన్పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ వంగపాడులో ఐదు సంవత్సరాలుగా గు డిసెలు వేసుకున్న వారికి నివాస స్థలాల పట్టా ఇచ్చి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టి ఇవ్వాలన్నారు ఈనెల 26, 27 తేదీలలో హసన్పర్తి లో జరుగు హనుమకొండ జిల్లా సిపిఐ రెండవ మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం వంగపాడు గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకొనడం జరిగినది కార్యదర్శిగా మంద జ్యోతి, సహాయ కార్యదర్శిగా దోమ మధున సభ్యులుగా మందస్వరూప,దోమ సరోజ., మంద రమేష్, సంగీ అనిల్,పోగుల శ్రీనివాస్, దోమభారతి, దోమ రజిత, దోమ రాజమౌళి,మంద సుధాకర్, దాసును సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. సమావేశమునకు ముందు జిల్లా మహాసభ కరపత్రములను విడుదల చేయడం జరిగినది.

## కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఏఐవైఎఫ్



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : సిపిఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా నిర్మాణ బాధ్యుడు రమేష్, జిల్లా కార్యదర్శి ఎండి కుతుబు పిలుపునిచ్చారు. శనివారం తిరుపతిలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల లో ఈర్ల నరసింహ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాకు సుదీర్ఘకాలం కార్యదర్శిగా ఉండి పేదల పక్షాన అనేక పోరాటాలు చేశారన్నారు. బిజినేపల్లి మండలం వెలుగొండ లో రైతు కూలీల సంఘాలు పెట్టి వారిని ఏకం చేసి దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించారన్నారు. 28 ఏళ్లు సుదీర్ఘకాలం గ్రామ సర్పంచ్ గా, కొంతకాలం బిజినేపల్లి వైస్ ఎంపీపీగా పని చేశారన్నారు. ప్రజలను చైతన్యం చేసే నాటకాలు, పాటలను రాసి ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. కష్టజీవుల పక్షాన ఆయన సాగించిన సమరశీల పోరాటం యువతరానికి స్ఫూర్తి కావాలన్నారు. ఆయన ఆశయాలను సాధించడమే నిజమైన నివాళి కాగలదన్నారు. ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు వలివుల్ల ఖాద్రి, ధర్మేంద్ర,నాగర్ కర్నూల్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు విద్య శ్రీనివాసులు పలువురు వై ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఎండ వేడిమికి జాగ్రత్తలు అవసరం ..కమిషనర్ రమేష్ బాబు.




పొన్నూరు మే 17 .జనం రిపోర్టర్:పొన్నూరు పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 'బీట్ ద హీట్ 'ర్యాలీ జరిగింది. మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రత్యేక అధికారి కే కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక అధికారి కన్నబాబు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కమిషనర్ రమేష్ బాబు,మానవతా సేవ సంస్థ సభ్యులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు, వార్డు సచివాలయాల సిబ్బంది , ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొని స్వచ్ఛ పొన్నూరుకు సహకరించాలని ప్లకార్డులుతో నినాదాలు చేశారు. ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు .ఎండ తీవ్రత నుండి కాపాడుకోండి చిన్నపిల్లలు ఉర్ధులు ఎండకు బయటకు రావద్దని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఆర్వో వెంకటేశ్వర్లు పలువురు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం.



పొన్నూరు మే 17 .జనం రిపోర్టర్:చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ధరంసోత్ భూపాల్ నాయక్ అనే అధ్యాపకుడికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఫెడరేటెడ్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ప్రైవసీ, సెక్యూరిటీ అండ్ ట్రస్ట్ ఇన్ వెహికులర్ నెట్‌వర్క్స్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్డ్ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ దొండేటి వెంకటేశులు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 2 ఎస్‌సీఐ, 1 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ధరంసోత్ భూపాల్ నాయక్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## నగర పాలక సంస్థ, గుంటూరు



( జనం రిపోర్టర్ ) : మహాప్రస్థాన సేవా సమితి స్ఫూర్తితో గుంటూరు నగరంలోని శ్మశాన వాటికలను మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు తెలిపారు. శనివారం బొంగరాలబీడులోని నగర పాలక సంస్థ హిందూ స్మశానవాటికలో నూతనంగా నిర్మించిన గ్యాస్ ఆధారిత దహనవాటికను, ఫ్రీజర్ రూమ్ ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ మరియు మహాప్రస్తానం సేవా సమితి సభ్యులతో కలిసి మేయర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, మహాప్రస్థాన సేవా సమితి రాష్ట్రంలోనే తొలిసారి స్తంబాలగరువు స్మశాన వాటికలో ఆధునిక వసతులతో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని, అదే స్పూర్తితో నగర పాలక సంస్థ నిధులు మరియు దాతల సహకారంతో బొంగరాలబీడు శ్మశాన వాటికలో కూడా ఆధునిక వసతులు కల్పించారన్నారు. హైదరాబాదు, కేరళలో పలు నగరాల్లో సమితి సభ్యులు పర్యటించి, గ్యాస్ ఆధారిత దహన వాటిక ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు మాట్లాడుతూ, గుంటూరు నగరంలో దశల వారీగా అన్నీ స్మశానాలను అభివృద్ధి చేస్తామన్నారు. శ్మశాన వాటికలోకి రావాలి అంటే తటపటాయించే పరిస్థితుల్లో మహాప్రస్తానం సేవా సమితి పార్కుల కంటే మిన్నగా అభివృద్ధి చేస్తూ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారన్నారు. బొంగరాలబీడులో నగర పాలక సంస్థ నుండి రూ.99.50 లక్షలు 14 ఆర్ధిక సంఘం నిధులు, సేవా సమితి దాతల ద్వారా సేకరించిన నిధులతో రాజమండ్రి తరువాత గుంటూరులోనే గ్యాస్ ఆధారిత దహనవాటికను ఆధునిక వసతులతో ఏర్పాటు చేశారన్నారు. గుంటూరు నగరంలో మహా ప్రస్తానం చేస్తున్న కృషికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, యస్.ఈ నాగామల్లెస్వర రావు, సిటీ ప్లానర్ రాంబాబు, యం.హెచ్.ఓ డాక్టర్ రవి బాబు, ఈ.ఈ సుందర రామి రెడ్డి, మహాప్రస్తాన సేవా సమితి సభ్యులు వై.లక్ష్మణ రావు, వై.అంకమ్మ చౌదరి, యల్. విజయసారధి, కె. రమణయ్య, వై. నాగేశ్వర రావు, కే. మాలకొండయ్య, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదంపై ఆపరేషన్ సింధూర్

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయటానికి భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టడం జరిగిందని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. పట్టణంలో శనివారం ఆపరేషన్స్ సింధూర్ విజయోత్సవ ర్యాలీని కూటమి ప్రభుత్వ నాయకులు నిర్వహించారు. ఈ మేరకు ఎన్టీఆర్, నెహ్రూ సర్కిల్ నుండి భారీ ర్యాలీని ప్రారంభించి తాలూకా ఆఫీసు సెంటర్ మీదుగా రింగ్ రోడ్డు వరకు వెళ్లి అక్కడ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, జోహార్ అమరవీరులకు, ప్రధాని మోదీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడుల నేపథ్యంలో భారతదేశ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ శత్రుదేశాల వెన్నులో వణుకు పుట్టించింది అన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలు టెక్నాలజీ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది అన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారత దేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సింధూర్ ద్వారా తెలిసిందన్నారు. మన దేశానికి చెందిన అత్యంత శక్తివంతమైన మిస్సయిల్స్ చూపించిన ప్రతిభ పట్ల దేశ పౌరులందరూ హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ మేరకు యుద్ధంలో మరణించిన వీర సైనికులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఈ రోజు అనగా 17-05-2025 తేదీన 90వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర




జనం రిపోర్టర్: వార్డులో స్వచ్ఛతకు పలు ప్రణాళికలు రూపొందించి వాటిని సక్రమంగా అమలు చేస్తూ తద్వారా ప్రజలలో అవగాహణ కల్పిస్తున్నామని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు 90వ వార్డు గౌరవ కార్పొరేటర్ శ్రీ శ్రీ బొమ్మిడి రమణ గారు అన్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రతీ నెల మూడవ శనివారం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని ఆ సూర్యరశ్మి నుండి తమను తాము కాపాడుకోవాలని ముఖ్యంగా వృద్దులు, చిన్నారులు, మహిళలు పలు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలన్నారు. వీలైనంతవరకూ ఇంట్లోనే ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళవలసి వస్తే సూర్యరశ్మి నుండి రక్షణ పొందేందుకు కాటన్ దుస్తులు ధరించాలని టోపీలు, గొడుగులు వెంటతీసుకొని వెళ్ళాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్ళేవారు కూలింగ్ కళ్ళద్దాలు ధరించాలన్నారు. అలాగే కొబ్బరినీళ్ళు, గ్లూకోజ్, ఓఆర్ ఎస్ తదితర పానీయాలతో పాటు అధికంగా మంచినీటిని సేవించాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు ఎదురైనా వెంటనే దగ్గరలో గల ప్రభుత్వాసుపత్రులకు వెళ్ళి వైద్యులను సంప్రదించాలన్నారు. వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ ౧- ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బంగారు నాయుడు గారు, పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడి రాజు గారు, పాటు సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, శానిటరీ మేస్త్రిలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.సదా మీ సేవలో,బొమ్మిడి రమణ,90వ వార్డ్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబెర్,జీవీఎంసీ



# టర్కీకి వందల కోట్ల నష్టం! సామాన్య భారతీయుల దెబ్బ అదుర్స్ కదూ..!



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 17: ( జనం రిపోర్టర్ ) : భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు, పాకిస్తాన్‌కు మొదట మద్దతు ఇచ్చింది టర్కీ(తుర్కియో). దీంతో ఇండియాలో టర్కీపై వ్యతిరేకత పెరిగింది.టర్కీ యాపిల్స్‌ను చిన్న వ్యాపారులు కూడా బహిష్కరించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. ఆ తర్వాత పాకిస్తాన్ భారతదేశంపై దాడి చేసింది. కొన్ని నివేదికల ప్రకారం.. ఈ దాడులకు టర్కీ పాకిస్తాన్‌కు సహాయం చేసింది, వారికి డ్రోన్లు సరఫరా చేసిందని సమాచారం. దీంతో ఇండియాలో బాయ్‌కాట్ టర్కీ క్యాంపెయిన్ ఊపందుకుంది. అయితే టర్కీ యాపిల్స్‌ను బహిష్కరించడం వల్ల టర్కీకి వందల కోట్ల నష్టం వటిల్లుతున్నట్లు సమాచారం. 2021-22లో రూ.563 కోట్ల విలువైన యాపిల్స్ టర్కీ నుండి భారతదేశానికి దిగుమతి అయ్యాయి. 2022-23లో రూ.739 కోట్ల విలువైన యాపిల్స్, 2023-24లో రూ.821 కోట్ల విలువైన యాపిల్స్ దిగుమతి అయ్యాయి. ఇలా టర్కీ నుండి యాపిల్స్ దిగుమతి పెరుగుతూనే ఉంది. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉన్నా.. ప్రస్తుతం పరిస్థితుల్లో దిగుమతి గణనీయంగా తగ్గింది.

### 50 శాతం తగ్గిన డిమాండ్

టర్కీ యాపిల్స్ నాణ్యత, తక్కువ ధర కారణంగా భారతదేశంలో బాగా ప్రాచుర్యం పొందాయి. కానీ ఇటీవలి కాలంలో బహిష్కరణ ఉద్యమం పెరిగింది. దీని కారణంగా డిమాండ్ 50 శాతం వరకు తగ్గింది. బహిష్కరణ కారణంగా పండ్ల వ్యాపారులు ఇప్పుడు కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, వాషింగ్టన్, ఇరాన్, న్యూజిలాండ్ నుండి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నారు.

### టర్కీకి భారీ నష్టాలు..?

దీని కారణంగా టర్కీ భారీ నష్టాలను చవిచూస్తుంది. సీజన్ లేని సమయంలో కూడా భారత మార్కెట్లలో టర్కిష్ యాపిల్స్‌కు డిమాండ్ ఉంటుంది. కానీ, ప్రస్తుతం అంతా కాయ్‌కాట్ టర్కీ అంటూ టర్కీ యాపిల్స్‌ను దిగుమతి చేసుకోవడం లేదు, చిన్న వ్యాపారులు కూడా టర్కీ యాపిల్స్‌ను కొనుగోలు చేసి అమ్మడానికి ఆసక్తి చూపించడం లేదు. స్వచ్ఛందంగా వాటిని బాయ్‌కాట్ చేస్తున్నారు. దీంతో టర్కీకి ఈ ఏడాది దాదాపు రూ.821 కోట్ల నష్టం వాటిల్లే అవకావం ఉన్నట్లు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పేదలకు నిత్యవసర సరుకులు అందించిన "లుక్ "కల్చర్ మీడియా లిమిటెడ్.



పొన్నూరు మే 17. జనం రిపోర్టర్: స్వచ్ఛంద సేవాసంస్థ "లుక్ " ఆధ్వర్యంలో శనివారం చేబ్రోలు మండలం గరువుపాలెంలోని 30 పేద కుటుంబాలకు బియ్యం, బంగాళాదుంపలు, నూనె వంటి నిత్యావసర సరుకులను చెరుకుపల్లి సోనియా "లుక్ "బృందం పంపిణీ చేశారు."లుక్ కల్చర్ మీడియా లిమిటెడ్" అనే సంస్థ అమెరికా ప్రధాన కేంద్రంగా రాబర్ట్ కేరీ నేతృత్వంలోని, లూసీ మేనేజరుగా 2021లో ప్రారంభమై భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో పేదరిక నిర్మూలన ప్రధాన ఆశయంగా స్వచ్ఛంద సేవలను అందిస్తూ సంస్థ కార్యకలాపాలను కొనసాగిస్తుందని లుక్కు కల్చర్ మీడియా లిమిటెడ్ సంస్థ సభ్యులు మీడియాకు తెలిపారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతుందని వివరించారు.సాయం అందుకున్న పేద కుటుంబాలు %-%ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్నంటూ %-%లుక్ కల్చర్ మీడియా లిమిటెడ్ సంస్థ్ కు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సోనియా బృందం-అనూష, జ్యోస్నా, రోజా, గంగాభవాని, స్వప్న,సుభాషిణి,సంధ్యారాణి, జయరాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత తోరణాలలో

### దళిత ఎంపీని అవమానించిన దేవాదాయ శాఖ అధికారులు....

**మాల మహానాడు రామగుండం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్...**



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 17.కాలేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత తోరణాలలో దళిత ఎంపీని అవమానించిన దేవాదాయ శాఖ అధికారులు, పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం, మర్రిపల్లి గ్రామానికి చెందిన రామగుండం నియోజకవర్గం మాల మహానాడు యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రజల సొమ్ముతో నిర్వహించిన కాలేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత ఫ్లెక్సీలలో,కటౌట్ లలో దళిత జాతికి చెందిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ ఫోటోలు పెట్టకపోవడం దళిత జాతిని అవమానపరచడమేనని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నానని మైకుల్లో ఊదరగొట్టే పార్టీ శాసనసభ్యులు, పార్టీ మంత్రులు , నాయకులు ఫ్లెక్సీ లలో ,కటౌట్ లలో గడ్డం వంశీ ఫోటో పెట్టకుండా అవమానిస్తున్నారంటే ఒక సాధారణమైన దళితులకు ఏ విధమైన న్యాయం జరుగుతుందో, దీనిని ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలని, అలాగే ప్రజల సొమ్ముతో నిర్వహించే కార్యక్రమానికి వారు ఏదో ఇంట్లో సొమ్ముతో నిర్వహిస్తున్నట్టు శాసనసభ్యులు, మంత్రులు అనునాయుల నచ్చిన వారి ఫోటోలను మాత్రమే దేవాదాయ శాఖ వారు కావచ్చు, పార్టీ నాయకులు కావచ్చు, ఫ్లెక్సీ లలో మా దళిత నాయకుడైనటువంటి పెద్ద పెల్లి పార్లమెంటు శాసనసభ్యులు, యువనేత గడ్డం వంశీకృష్ణ ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు కొట్టించడం మా దళిత జాతిని అవమానపరచడమేనని, ఇది సరైన పద్ధతి కాదని ఇది దళిత జాతినంతటిని చిన్న చూపుతో చూడడమేనని, ఇలాంటి చర్యలు దళితుల జాతి పట్ల వ్యవహరించడం సబబు కాదని మరొకసారి ఈ పద్ధతిని కొనసాగిస్తే ప్రత్యక్షంగా, వారి విలువను కోల్పోతారని ప్రోటోకాల్ పాటించాలని లేనియెడల దళిత నాయకుడు గడ్డం వంశీ కోసం పార్టీలకతీతంగా, తెలంగాణ మాల మహానాడు కుల సంఘం పక్షాన, తెలంగాణ దళిత సంఘం పక్షాన పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని, మాల మహానాడు రామగుండం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ మాల మహానాడు యువత అధ్యక్షులు కందుగుల కుమార్, రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి గాదం శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్ సీనియర్ నాయకులు చింతల ప్రసన్న, భూ పెల్లి రాజేష్, గాదం శంకర్, పెంటకోట ఆనంద్, శివ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీని సవ్యంగా నడపడం చేతగాక ప్రత్యర్ధులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న టిపిసిసి అధ్యక్షులు.....

**వెంటనే బే షరతుగా కాంగ్రెస్ పార్టీ ఈటెల రాజేందర్ కు క్షమాపణ చెప్పాలి....**

**భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు.శీలం శ్రీనివాస్ ముదిరాజ్....**




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 17. హైదరాబాదులోని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నియోజకవర్గ ప్రాంతంలో పేదవారి ఇండ్లు కూల్చుతున్నారని, ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువచ్చిస్తే వారికి అండగా నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించారని, అందుకు ఆయన మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ టిపిసిసి అధ్యక్షులు ముదిరాజ్ కులాన్ని కించపరుస్తూ, ఈటెల రాజేందర్ ను నీది రెడ్డి కులమా.. ముదిరాజ్ కులమా... రెడ్డి లాగా మాట్లాడుతున్నావని..ఆక్షేపిస్తూ అవహేళనగా మాట్లాడడాన్ని తెలంగాణ ముదిరాజులు తీవ్రంగా ఖండిస్తున్నారు. అలాగే సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రౌడీ లాగా ప్రవర్తిస్తూ రోడ్డుపై తిరుగనివ్వనని వ్యక్తిగతంగా దూషించడాన్ని ఖండిస్తున్నామన్నారు, మీలాగా మేము సహనం కోల్పోయి మాట్లాడలేదని ఈటెల రాజేందర్ అన్న ఆదేశిస్తే అంతకుమించి మిమ్మల్ని కూడా రోడ్డుమీద తిరగకుండా అడ్డుకునే శక్తి సత్తా ముదిరాజ్ కులానికి ఉందని, గుర్తుంచుకోవాలని శనివారం శీలం శ్రీనివాస్ ముదిరాజ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# వైభవంగా హనుమాన్ నగర సంకీర్తన





చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి పట్టణంలో శనివారం రోజున హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెల్లవారుజామున శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ హనుమాన్ ఉత్సవ విగ్రహాలకు ఆలయ పూజారీ,గురు స్వాముల ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.తదుపరి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని చెరువు కట్ట వద్ద గల పూర్వపు హనుమాన్ ఆలయం వద్ద నుండి మొదలుకొని పట్టణ పురవీధుల గుండా అన్ని ఆలయాలను సందర్శిస్తూ నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ భక్తాంజనేయ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హనుమాన్ దీక్షపరులు,భక్తులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా ద చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.హెచ్చరించారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారువ్యవసాయ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికపుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు.జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లో శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు!




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 17 : ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ఆర్టీసీ బస్టాండ్‌లు, బస్ డిపోల్లో శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా సహేలీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో తొలుత ములుగు, హనుమకొండ బస్టాండ్‌లో ఈ మిషన్లను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు..ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు విస్తరిస్తామ ని తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోనే ఆర్టీసీ బస్టాండ్‌లో తొలి సారిగా శానిటరీ నాపిన్ వెండింగ్ మిషన్లను అందుబాటులోకి తెస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలువబోతున్నదని చెప్పారు. సహేలీ సంస్థ వ్యవస్థాపకు రాలు కొమ్ము అనుపమకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## పాల్వంచలోని హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 17: ( జనం రిపోర్టర్ ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు విద్యుత్ ఉప కేంద్రంలకు, కార్యాలయాలకు, పాల్వంచలోని హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.అనంతరం కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రఘు రాం రెడ్డి, ఎమ్మెల్యేలు కునంనేని సాంబశివ రావు, రాం దాస్ నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదు పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం రాష్ట్రఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధి తోనే సమాధానం చెబుతాంగిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నాం.. గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాంఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశాము.. ఈ రాష్ట్రం

# దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుకు చీఫ్ సెక్రటరీకి, డీజీపీకి కమిషన్ చైర్మన్ సిఫార్సు....

**పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ల పై కూడా, బొంకూరి మధు ఫిర్యాదు....**



Bonkuri Madhu
Dist. Member
9908333039
SC, ST Atrocity Vigilance & Monitoring Committee, Peddapalli
Govt. of Telangana
Date 17-05-2025

కృతజ్ఞతలతో
తమ విధేయులు
బొంకూరి మధు

#18-6-211 Addaguntapalli, Godavarikhani,
Dist: Peddapalli, Telangana State Pin: 505 209

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 17. ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను కుల వివక్ష కారణంగా, ఈనెల 15న. ప్రారంభమైన సరస్వతి పుష్కరాలలో ఫ్లెక్సీల పై ఫోటో పెట్టలేదంటూ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ కమిటీ సభ్యులు బొంకూరి మధు, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేశారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ కు, ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణం స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన, సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తుంటే, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న పుష్కరాలకు తలను ఆహ్వానించకపోగా, సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కాలేశ్వరం లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటో పెట్టలేదు. గడ్డం వంశీకృష్ణను కుల వివక్ష కారణంగానే దేవాదాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ఫ్లెక్సీ పై ఫోటో పెట్టలేదని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు మరో ఇద్దరు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన చైర్మన్, బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లు ఎంపీ గడ్డం వంశీకృష్ణకు జరిగిన అవమానంపై పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి, దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు , తెలంగాణ రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణను కుల వ్యవస్థ అవమానించిన దేవాదాయశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని, బొంకూరి మధు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపెల్లి జిల్లా పర్యటన సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఆహ్వానించకపోవడం, శిలాఫలకాలపై పేరు లేకపోవడం పట్ల పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ అవలంబిస్తున్న కుల వివక్ష పై కూడా ఎస్సీ ఎస్టీ కమిషన్ కు, ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన మెడికల్ కాలెజీ నిర్మాణ సమయంలో కూడా అక్కడి జిల్లా కలెక్టర్ ఎంపి గడ్డ వంశీకృష్ణ ని, ఆహ్వానించకపోవడం శిలాఫలకాలపై పేర్లు లేకపోవడం పట్ల కూడా కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు సరస్వతీ పుష్కరాల విషయంలో జరిగిన అవమాన విషయం విషయంలో కూడా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్పై కూడా తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## నార్పల మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట కాలనీలో



నార్పల ( జనం రిపోర్టర్ ) : నివాసం ఉంటున్న పుల్లయ్య గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇవాళ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) గారు.

# స్వచ్ఛత తోనే స్వర్ణాంధ్ర ప్రదేశ్




నందలూరు, ( జనం రిపోర్టర్ ) : స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం ద్వారా స్వర్ణాంధ్ర ప్రదేశ్ ను సాధించవచ్చు అని మండల ప్రత్యేక అధికారి రామచంద్ర నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మండలం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామ సచివాలయము నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు బీట్ ద హీట్ కార్యక్రమం పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగిందని అన్నారు. మండలము లోని అన్నీ సచివాలయము ల వద్ద చలివేంద్రం లు ఏర్పాటు చేశామన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణం నందు మొక్కలను నాటామన్నారు. వైద్య సిబ్బంది చే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది అని అన్నారు. పశువులకు నీటి తొట్లను ప్రారంభించామన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త దిబ్బను తొలగించడం జరిగినది అని తెలిపారు.పక్షులకు నీటి సౌకర్యం కల్పించడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ, ఎంపిడిఓ ఆర్ . రాధాకృష్ణంరాజు , డిప్యూటీ ఎంపిడిఓసునీల్ కుమార్,కార్యాలయ పరిపాలన అధికార పి.హాబీబుల్లాఖాన్, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంత సాహితి సంస్కృతికా వేదిక వార్షికోత్సవం..!!

### దొరవీటి చెన్నయ్య అలరించిన అజరామరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గోరేటి వెంకన్న..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : అనంత సాహితీ సాంస్కృతిక వేదిక రెండవ వార్షికోత్సవం తెలంగాణ రాజధాని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాల వాసులు,నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన పండితులు కళాకారులు,మండలంలోని ఈ సందర్భంగా దొరవీటి చెన్నయ్య రచించిన అజరామరం చారిత్రక పద్య నాటకం అహుతులను ఎంతగానో అలరించింది.అచ్చ తెలుగు కావ్యకర్త పొన్ని కంటి తెలగన జీవిత చరిత్ర నేపథ్యంగా రూపొందించిన నాటకం అద్యంతం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసిన తెలంగాణ వాగ్గేయకారులు గోరటి వెంకన్న మాట్లాడుతూ పొన్ని కంటి తెలగన వరించిన ప్రేయసి యామిని పాత్ర తెలగన మిత్రుడు నరసన పాత్ర అలనాటి చింతామణి కన్యాశుల్కం గిరీశం మధురవాణి పాత్రలను మరిపించేలా ఉన్నాయని కొనియాడారు.ఈ నాటక రచయిత దోరవేటి బహుముఖ ప్రజ్ఞాశాలి యని ఆయన సర్వకళల సమాహారమని అంతరించిపోతున్న పద్య నాటకానికి పునరుజ్జీ వం పోశాడని కొనియాడారు.తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలచారి మాట్లాడుతూ తెలంగాణలో నాటక కర్తలకు నటులకు కొదవలేదని కానీ దీన్ని ఆదరించి చేయూతనందిస్తే అద్భుతమైన కళాకారులు బయటకు వస్తారని తెలంగాణ సాహిత్య అకాడమీ పక్షాన మేము వీటిని



ప్రోత్సహిస్తున్నామని వీటిని బ్రతికించుకోవడం ప్రతి తెలుగు వాడి కర్తవ్యం అని తెలిపారు.ఈ సందర్భంగా దోరవేటి గారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మరియు రాచప్ప తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సాహిత్య రంగం కళా రంగాలలో దుబ్బాకుల కృష్ణస్వామి ఏపూరి కిష్టప్ప కు జీవనసాఫల్య పురస్కారాలు ప్రదానం చేయడం జరిగింది కథల పోటీ కవితల పోటీ నిర్వహించి విజేతలకు తుల్జారాం సింగ్ ఠాకూర్ సహకారంతో వారి అమ్మానాన్నలఠాకూర్ శంకర్ సింగ్ లక్ష్మీబాయి వారి గురువు రాములు స్మారకార్థం బహుమతులు అందించినారు.అనంత రెండవ వార్షిక సంచికను ఏదుల్ల బాలరాజు రచించిన పూలబాట శతకమును దొర వేటి రచించిన వెన్నెల పాట పద్యాల తోట కావ్యమును సంజీవ రచించిన సంజీవి శతకమును గుడ్ల పరమేశ్వర్ రచించిన భారత్ భారతి పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా తెలుగు శాఖపూర్వ అధ్యక్షులు ఏం బాగయ్యతెలంగాణ రాష్ట్ర కాళోజి తొలి పురస్కార అవార్డు గ్రహీత అమ్మంగి వేణుగోపాల్ అనంత అధ్యక్షులు బీ.పీ. నర్సింలు గుప్తా అనంత అధ్యక్షులు బొబ్లాద్ రాఘవేంద్ర చార్యులు తుల్జారాం సింగ్, డాక్టర్ ఈటల సమ్మన్న, పట్టాల అశోక్, లయోలా విద్యాసంస్థల అధినేత రవీందర్ గౌడ్,అనంత వ్యవస్థాపకులు దోరవేటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరమరణం పొందిన వీరజవానుకు జోహర్లు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : వీరమరణం పొందిన జవాన్ ఎం మురళి నాయక్ కు సెల్యూట్ చేస్తూలి జోహర్లు, నివాళులర్పించిన తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీవోలి నర్రా నాగలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికులలి క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణలి లిఎంపీటీసీ నాజర్ ఖాన్‌లిసైనికులు నిర్వహించిన ఆపరేషన్ సింధూర విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో శనివారం మాజీ సైనికులు మరియు అధికారులు, పాల్గొని మాట్లాడుతూ మన ఇండియా మన దేశం అనే నినాదంతో సరిహద్దుల్లో ఉన్న వీర సైనికులు ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి పాకిస్తాన్ తో యుద్ధం చేసిన మన దేశ సైనికులు అందరికీ ప్రజలందరూ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ మీదగా తాసిల్దార్ కార్యాలయం దగ్గర మానవహారం నిర్వహించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖ అధికారులు, మాజీ ఆర్మీ సైనికులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## 20న రంపచోడవరంలో తెదేపా మినీ మహానాడు. ఎమ్మెల్యే శిరీషా దేవి విజయభాస్కర్



రాజవొమ్మంగి, మే 17 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడును పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ లు రంపచోడవరం మండల కేంద్రంలో 20వ తేదీ మంగళవారం ఉదయం 9గం,లకు భానుకళ్యాణమండపంలో మినీ మహానాడు పండుగ ను నిర్వహిస్తున్న సందర్భంగా మినీ మహానాడుకు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి....

**ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసి మావోయిస్టుల తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి.....కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జమ్మూ కాశ్మీర్ లో పౌరులపై ఉగ్రవాద దాడులు....సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం....**




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 17. భారత కమ్యూనిస్ట్ పార్టీ పెద్దపల్లి జిల్లా మహాసభలు జూన్ 15న జిల్లా కేంద్రంలో జరుగుతాయని వాటిని ప్రజలు, కార్మికులు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం పేర్కొన్నారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీని ఆదరిస్తున్న కార్మిక, కర్షక, మధ్యతరగతి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దేశ స్వాతంత్ర్య పోరాటం లో, తెలంగాణ సాయుధపోరాటం లో ఎన్నో పోరాటాలు చేసిందని, కార్మిక, కర్షకుల లక్ష్యసాధనకు అనేక ఉద్యమాలు చేసిన గొప్ప పార్టీ సిపిఐ అని, వంద సంవత్సరాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో, పట్టణాలలో, గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నామని, జూన్ 8న. గోదావరిఖనిలో సిపిఐ నగర మహాసభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో మావోయిస్టుల ను లేకుండా, మట్టుబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 26 వేల మంది కేంద్ర బలగాలను దింపి, ఛత్తీస్ ఘడ్ కర్రెగుట్ట ల్లో కగార్ ఆపరేషన్ పేరు తో బూటకపు ఎన్కౌంటర్ లను చేస్తుందని, వెంటనే కగారు ఆపరేషన్ ను నిలిపివేసి బేషరతుగా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అమాయక గిరిజన ప్రజలను కేంద్ర బలగాలు వేధింపులకు గురి చేస్తూ వారి బతుకు దుర్భేద్యం చేస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన మారణహోమం బిజెపి ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన ఆరోపించారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కనకరాజ్, నాయకులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్, తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, తొడుపునూరి రమేష్ కుమార్ , ఆసాల రమ, పడాల కనకరాజు, చెప్యాల మహేందర్ రావు, రేణికుంట్ల ప్రీతం, అబ్దుల్ కరీం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేడి తాపం తగ్గించాలంటే మొక్కలు నాటాలి ఉపసర్పంచ్ అలం వెంకట నరసానాయుడు



నార్పల మండల ( జనం రిపోర్టర్ ) :కేంద్ర పరిధిలోని బొందలవాడ గ్రామంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ను శనివారం పంచాయతీ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ప్రతి నెలలోని మూడవ శనివారం రోజున స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర నిర్వహిస్తామని అందులో భాగంగా మే నెలలో బీట్ ద హీట్ అను థీమ్ ను అనుసరించి ఉప సర్పంచ్ ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నందు మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామ వార్డు సభ్యులు, ఎంపీటీసీ, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు



శింగనమల / పుట్లూరు ( జనం రిపోర్టర్ ) : పుట్లూరు మండల కేంద్ర పరిధిలోని స్థానిక పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీని శనివారం సీఐ సత్యబాబు, ఎస్సై నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించిన ఆర్సీ, లైసెన్స్ ఉండాలని, ప్రతి వాహనాన్ని కూడా చెక్ చేసి రోడ్డు భద్రత నియామాలు పాటిస్తూ ఇళ్లకు సురక్షితంగా చేరాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో భారీ తుపాన్.. తెలుగు 7 రోజులు భారీ వర్షాలు..!!




రేపల్లె ( జనం రిపోర్టర్ ) :: నైరుతీ రుతుపవనాలు జోరుమీదున్నాయి. నైరుతీ రుతుపవనాలు దూసుకువచ్చేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు తెలిపారు.ఇప్పుడు నైరుతీ రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాతాలకు రానున్నాయి. అలాగే శ్రీలంక కింద ప్రాంతం, మాల్దీవులు, బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రం అంతటా నైరుతీ రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఇవి మధ్య బంగాళాకాతంలోకి కూడా వస్తాయని ఐఎండీ తెలిపింది.ఆగ్నేయ బంగాళాఖాతంలో ఒక ఆవర్తనం ఉండటంతో మేఘాలు సముద్ర మట్టం నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తులో మొదలై...5.8కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నాయి. అలాగే మరో ఆవర్తనం..మధ్య బంగాళాఖాతంలో ఏర్పడింది. ఇది కోస్తాంధ్రకు దగ్గరలోనే ఉంది. దీని వల్ల సముద్ర మట్టం నుంచి 1.5కిలోమీటర్ల ఎత్తులో మేఘాలు, గాలులు గుండ్రంగా తిరుగుతున్నాయి. ఈ ఆవర్తనం త్వరలో అల్పపీడనంగా మారి తర్వాత తుపానుగా మారుతుందని అంచనా వేస్తున్నారు. దీనికి ఆల్రెడి శక్తి అనే పేరును కూడా పెట్టారు. ఈ శక్తి తుపాన్ వచ్చే రెండు వారాలపాటూ ప్రభావం చూపిస్తుందని అంచనా వేసింది.ఇక వచ్చే వారం రోజులపాటు ఏపీ, తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురుస్తాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులు పడతాయి.పిడుగుల శబ్దం చాలా ఎక్కువగా ఉంటుంది.గాలి వేగం గంటకు 30 నుంచి 50కిలోమీటర్లు ఉంటుంది. నేడు తెలుగు రాష్ట్రాల్లో గాలుల వేగం ఎక్కువగా ఉంటుంది. గంటకు 50 నుంచి 60కిలోమీటర్లు ఒక్కోసారి గంటకు 70 కిలోమీటర్ల వరకు ఉంటుందని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో 19, 20 తేదీల్లో కూడా భయంకర ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ తెలిపింది.ఇక ఇటు తెలంగాణలో రోజంతా మేఘాలు పరుగులు పెడుతుంటాయి. సాయంత్రం4 తర్వాత వాతావరణం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉంది. తర్వాత వర్షం మొదలవుతుంది. హైదరాబాద్ సహా తెలంగాణలోని 80శాతం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం పడుతుంది. ఇలా అర్థరాత్రి వరకు కురవనుంది.భీకర గాలులు కూడా వీస్తాయి.ఏపీలోనూ రోజంతా మేఘాలు ఉంటాయి. మధ్యాహ్నం 3 తర్వాత తిరుపతి, చిత్తూరు ప్రాంతాల్లో వాన షురూ అవుతుంది. అది అంతకంతకూ పెరుగుతుంది. రాయలసీమలో చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. అలా రాత్రిమొత్తం కురుస్తూనే ఉంటుంది. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల వరకు రాయలసీమలో వాన పడుతూనే ఉంటుంది. ఉత్తరాంధ్ర నేడు సాయంత్రం 4గంటలకు వర్షం మొదలై..భారీ వర్షంగా మారుతుంది. రాత్రి 8గంటల వరకు కురుస్తుంది. కోస్తాంధ్రలో నేడు సాయంత్రం జల్లులు కురిసే అవకాశం ఉంది.

## పెద్దపల్లిలో ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవ అవగాహన ర్యాలీ...



రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం:మే 17. పెద్దపల్లి జిల్లా యందు ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం ను పురస్కరించు కొని అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి , డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి జండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి పురవీధుల గుండ కొనసాగింది.ఈ సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ, సమాజం లో అధిక రక్త పోటు ఉన్నవారికి సగం మందికి అది ఉన్నట్లు తెలియదు. అధిక రక్త పోటు ఉన్నట్లు తెలిసినవారిలో సగం మంది మాత్రమే చికిత్స తీసుకుంటున్నారు. చికిత్స తీసుకునే వారిలో సగం మంది మాత్రమే సక్రమంగా మందులు వాడుతారు, మిగిలిన సగం సక్రమంగా మందులు వాడరు. కావున చాపకింద నీరులా ఈ అధిక రక్తపోటు వలన గుండె , మూత్రపిండాలు , మెదడు మొదలైన అవయవాలకు నష్టం కలుగుతుంది. అందుకే ఈ రోజు అవగాహనా కార్యక్రమం నిర్వహించుకొనుచున్నాము అని అన్నారు.ఈ అధిక రక్తపోటు ఊబకాయం కలవారికి , దూమపానం , మద్యపానం సేవించే వారికీ , టీ , కాఫీ , కూల్ డ్రింక్స్ లాంటి ఉత్ప్రేరకాలు వాడే వారికీ, ఉప్పు అధికంగా సేవించే వారికీ , అధిక రక్తపోటు ఉన్న కుటుంబ చరిత్ర ఉన్నవారికి , కిడ్నీ వ్యాదులున్నవారికి ఎక్కువగా వచ్చే అవకాశం కలదు. వీరిని హైరిస్క్ గ్రూప్ అంటారు. వీరు 6 నెలలకొక్కసారి పరీక్ష చేయించుకోవాలి. 30 సంవత్సరముల వయస్సు దాటినా వారు ప్రతి సంవత్సరానికి ఒకసారి పరీక్షలు చేయించుకోవాలి, అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికీ ప్రభుత్వ ఆసుపత్రి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య ఉపకేంద్రాలలో ఉచితంగా మందులు ఇస్తారు అని అన్నారు.గుండె ఆరోగ్యం వంటవండే వారి చేతిలో ఉంటుంది. మనిషికి ఒకరికి ఒక రోజుకి తలకొట్టిన ఒక టీ స్పూన్ (3 నుండి 5 గ్రాములు ) పరిమాణం గల ఉప్పు సరిపోతుంది. కూరలు వండినప్పుడు తక్కువ ఉప్పును వాడాలి, స్వతహాగా ఉప్పు ఉండే పాలకూర ఆకు కూరలు , గ్రుడ్లు వండినప్పుడు తక్కువగా ఉప్పు వాడాలి, చిన్నప్పటి నుండి పిల్లలకు ఆహారం లో తక్కువ ఉప్పును అలవాటు చేయాలి, ఈ అలవాటు పెద్దయ్యాక కూడా కొనసాగుతుంది అని అన్నారు. పచ్చళ్ళు , ఊరగాయలు , అప్పడాలు , వడియాలు, వరుగులు తినడం తగ్గించాలి. ఉప్పు ఎక్కువగా ఉండే ప్యాకెడ్ ఆహారం అంటే చిప్స్ , కుర్ కురే , ముంగ్ దాల్, బేల్ పూరి లాంటివి తినకూడదు అని అన్నారు.నియంత్రించు కొనుటకు తక్కువగా ఉప్పు, చెక్కర, కొవ్వు పదార్థాలు తీసుకోవాలి, ధూమ పానం, మద్య పానం మానివేయాలి , టీ , కాఫీ , కూల్ డ్రింక్స్ లాంటి ఉత్ప్రేరకాలు వాడకం తగ్గించు కోవాలి, మానసిక ఒత్తిడి తగ్గించు కోవాలి, రోజు నడక లాంటి వ్యాయామాలు చేయాలి, క్రమం తప్పకుండా బి.పి. చెక్ అప్ చేయించు కొని, డాక్టర్ సూచించిన మందులు వాడాలి అని అన్నారు.అధిక రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం, మూత్ర పిండాల వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు రావచ్చును అని అన్నారు.ఈ కార్యక్రమములో డాక్టర్ ఆర్ .రాజమౌళి ప్రోగ్రాం అధికారి, పి ఎచ్ సి రాగినేడు డాక్టర్ శ్రవణ్ . పి ఎచ్ సి రఘువాపూర్ డాక్టర్ మమత , వేంకటేశ్వర్లు డిప్యూటీ డెమో, టి. రాజేశం, యం.పి.హెచ్.ఇ.ఒ., మధుసూదన్ ఆరోగ్య బోధకుడు, రాఘవాపూర్ మరియు రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ (ఫిమేల్), (మేల్), ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సౌమ్యనాథ అన్నదాన ట్రస్టుకు 40116/- విరాళం



నందలూరు,( జనం రిపోర్టర్ ) : శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ వారి శాశ్వత అన్నదాన పథకమునకు రాజంపేటకు చెందిన నిట్టూరు బాబు, మున్ని దంపతులు 40116/-(అక్షరాల నలభైవేల నూట పదహారు రూపాయలు) లు కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, సభ్యులు లంకయ్య గారి సుబ్బరామయ్యకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా చక్రాల రామసుబ్బన్న మాట్లాడుతూ అన్నదాన ట్రస్ట్ కు ఆర్థికంగా సహకరించిన దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం భక్తుల కోసం వారానికి రెండు రోజులు పాటు శుక్ర, శనివారాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిత్యాన్నదాన కోసం కార్యాచరణ రూపొందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సాయి,పెంచలయ్య,వరదయ్య,శివ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యల్లటూరు శ్రీనివాస రాజు పుట్టినరోజు వేడుకలు



నందలూరు,( జనం రిపోర్టర్ ) :రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు పుట్టినరోజు సందర్భంగా శనివారం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలలో టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నందలూరు టిడిపి నాయకులు షేక్. మౌలా, పటాన్ మెహర్ ఖాన్ లు మాట్లాడుతూ ఎన్డీఏ నాయకులతో అందరితో కలిసి మెలిసి ఆయన తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. తన వద్దకు ఎవరైనా ఏదైనా సమస్యపై వస్తే ఆ సమస్యలను తీర్చేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ విధంగా వ్యవహరించడం ఆయన గొప్పదనానికి నిదర్శనమని అన్నారు. అందరి వాడిలా ఉంటూ తనకంటూ రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళుతున్నారని, రాబోయే రోజులలో ఆయన ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులలో రాణించాలని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా నిండు నూరేళ్లు ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తామని అన్నారు.

## సమతా గ్రంథాలయాన్ని సందర్శించిన యుపిఎస్ దుర్గయ్యపల్లె హెచ్ఎం....



రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం మే 17. పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రారంభించిన సమతా గ్రంథాలయాన్ని శనివారం నాడు యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక తమ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలతో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను వీక్షించి పుస్తక పఠనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమతా గ్రంథాలయంలో బాలలకోసం నీతి కథల పుస్తకాలు, టేబుల్స్, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, భారత రాజ్యాంగం మొదలైన పుస్తకాలు ఉన్నాయి. చాలా సంతోషమనిపించింది, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ లు చేస్తున్న సేవలకు అభినందనలు. గ్రంథాలయాల్లో ఎక్కువ సమయం గడిపిన వారు సమాజంలో ఉన్నత స్థానం చేరే అవకాశం ఉంది. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రోజులో సుమారు 18 గంటలు గ్రంథాలయంలో గడిపి ప్రపంచ మేధావిగా గుర్తించబడి భారత రాజ్యాంగాన్ని మనకు అందించారు. విద్యార్థులు, యువత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారు గ్రంథాలయాలను వాడుకొని పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. సమతా గ్రంథాలయానికి మా వంతు కొన్ని పుస్తకాలను డొనేట్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ దుర్గయ్యపల్లె పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బేబీ రాణి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లాలో రైతాంగం ముందస్తు సాగుకు సన్నద్ధమవ్వాలి.... వ్యవసాయరంగాన్ని కాపాడుకోవాలి ప్రకృతి వైపరీత్యాలతో కలిగే పంటనష్టాలు తప్పించాలి....

# -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపు....

రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం:మే 17. వానాకాలం జూన్ నుండి అక్టోబర్ వరకు ఉంటుంది,5 నెలల కల వ్యవధి. ఇది పూర్తిగా వర్షధారమయినది .తెలంగాణ లో దీనిని పునాస పంట అంటారు. తర్వాత యాసంగి పంట నవంబర్ నుండి మార్చ్ వరకు ఉంటుంది.ఈ కాలం పంటలు తేమ, కాలువ ,బోరు బావులలో నీటిపై ఆధారపడతాయి.కాల క్రమేణా వానాకాలం పంట నవంబర్ వరకు, యాసంగి పంట మే మొదటి వారము వరకు పొడగింపబడుతున్నాయి. దీని వలన రైతులు చాలా నష్టపోతున్నారు.జిల్లాలో ముందస్తు పంటల సాగుకు సిద్ధం కావాలి, వ్యవసాయరంగాన్ని కాపాడుకోవాలి, ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటనష్టాలను తప్పించాలి,ఈ దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని చర్యలు తీసుకుందాం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దిశానిర్దేశం చేశారు. గతంలోనూ, ఇటీవల యాసంగిలోనూ ఈదురు గాలులు, అకాల, భారీ వర్షాలు, వడగళ్ళవానలతో వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు, పండ్ల తోటలకు కోత దశలో ఉన్న పంటలకూ, వేరు వేరు దశలలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లింది.తెలంగాణలో సాధారణంగా వడగండ్ల వానలు ఏప్రిల్ మాసం నుండి కురుస్తూ ఉంటాయి.. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వడగండ్ల వానలను, భారీ వర్షాలను తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా పరి పంట ముందస్తు సాగుకు రైతులు సిద్ధమవ్వాలి. వానాకాలం వరి పంట సాగును ముందస్తుగా చేపట్టడం వలన పంటను అక్టోబర్ మూడవ వారం నుంచి నవంబర్ మొదటి వారం లోపు కోసుకోవచ్చు. అలాగే యాసంగి వరి నారును నవంబర్ 15 నుండి 20 కల్లా సిద్ధం చేసుకుంటే, పంటను మార్చి 3వ వారం నుండి ఏప్రిల్ మొదటి వారానికల్లా కోసుకోవ చ్చు. మొత్తంగా వడగండ్ల వానలను, భారీ వర్షాలను తప్పించుకోవచ్చు.

**జిల్లాలో ముందస్తు సాగుకు సమయాలు:**

140 రో జుల అంతకన్నా ఎక్కువ దీర్ఘకాలిక రకాలు మే 25 నుండి జూన్ 5 వరకు నార్లు పోసుకోవాలి.135 రోజుల పంట కాలం కలిగిన మధ్యకాలిక రకాలు జూన్ 15 వరకు, 120 రోజుల పంట కాలం కలిగిన స్వల్పకాలిక రకాలు జూన్ 25 వరకు నార్లు పోసుకోవాలి.వానాకాలం లో దీర్ఘకాలిక రకాలను సాగు చేయాలనుకునే రైతులు రోహిణి కార్తె లో అంటే మే ఆఖరి వారము లో నారుపోస్తే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ మొదటి వారము మరియు రెండవ వారము దాటి నార్లు పోస్తే పూత సమయం లో చలి వలన గొలుసు పూర్తిగా బయటకు రాక గింజ నల్ల బడడము, వర్షాల వలన దిగుబడి తగ్గే అవకాశం కూడా ఉంటుంది.ఆలస్యంగా నారు పోస్తే చీడ పీడలు అయినా ఉల్లికోడు,అగ్గి తెగులు ,ఎండకు తెగులు మరియు దోమ పోటు సోకె అవకాశం ఉంటుంది.దీని వలన రైతులకు పెట్టుబడి పెరిగి వాతావరణం అనుకూలించక దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది.యాసంగి లో అనురాధ కార్తె లో అంటే నవంబర్ 20 నుండి యాసంగి వారి నార్లు పోసుకోవాలి డిసెంబర్ 2వ తారీకు వరకు పోసుకోవచ్చు. తద్వారా ఏప్రిల్ మొదటి వారము లోపు కోతలను ముగించు కోవచ్చు.వానాకాలం పంట కోతను అక్టోబర్ 3వ. వారం నుంచి న వంబర్ మొదటి వా రంలోపు పూర్తి చేయడం, యాసంగి నారు అనురాధ కార్తె లో సిద్ధం చేసుకోవడం ద్వారా చలి వాతావరణాన్ని తప్పించుకోవడం జరుగుతుంది. యాసంగి పంట లు కోత మార్చ్ 3వ వారం నుంచి ఏప్రిల్ మొదటి వారం లోపు పూర్తి అయ్యేలా చూడడం, యాసంగి వరిని ఏప్రిల్ మొదటి వారం లో కోసుకోవడం వలన ఎక్కువ గింజ లభిస్తుంది. మిల్లు పట్టినప్పుడు నూక శాతం తగ్గుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

## ఘనంగా నవాబుపేట తాసిల్దార్ 41వ జన్మదిన వేడుకలు జరిపిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దళిత రత్న అవార్డు గ్రహీత బి శివరాజ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) :వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలంలో తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న జయరాం జన్మదినాన్ని కార్యాలయం సిబ్బంది ఘనంగా నిర్వహించారు. నవాబుపేట్ తాసిల్దార్ జయరాం నాయక్ కి నవాబుపేట్ మండల టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీరాములు రవీందర్ మండల నాయకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దళిత రత్న గ్రహీత అవార్డు బి శివరాజ్, మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎన్ జాన్ మరియు జిల్లా పాత్రికేయుడు నర్సింగ్ రావు తాసిల్దార్ జయరాం కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ శాలువ కప్పి కేక్ కట్ చేయడం జరిగింది. తాసిల్దారు ఇటు వల్లే సంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడం జరిగింది. నవపేట్ మండల టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీరాములు, రవీందర్ మాట్లాడుతూ మీ సేవలు మరువలేని మిమ్ములను ఎప్పటికీ మర్చిపోలేక పోతున్నామని మాట్లాడడం జరిగింది. అదేవిధంగా మండల నాయకులు శివరాజు, జాన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మీరు మా నవాబుపేట మండలం నుండి వెళ్ళిపోతున్నందుకు మాకు చాలా బాధగా ఉంది, మిమ్ములను ఎప్పటికీ మర్చిపోలేక పోతున్నామని అనడం జరిగింది. జిల్లా పాత్రికేయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ మండలానికి ప్రతిరోజు సమస్యలపై వచ్చే ప్రజలకు మృదుస్వభావంగా సమాధానమిస్తూ ఎల్లవేళలా కృషి చేస్తున్న జయరాం ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సిబ్బంది, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయం సిబ్బంది అధికారులు శ్రీరాములు రవీందర్ మండల నాయకులు శివరాజ్, జాన్, జిల్లా ప్రాత్రికేయులు నర్సింగ్ రావు తదితరులుపాల్గొన్నారు.

## ఎర్రి పాపయ్య గారి పల్లె లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



నందలూరు, మే 17,( జనం రిపోర్టర్ ) :రాష్ట్రంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము లో భాగముగా శనివారం నందలూరు మండలం లోని పాటూరు పంచాయతీ లోని ఎ ర్రిపాపాయగారిపల్లి అంగన్వాడీ కేంద్రము నందు ఎస్ ఏ ఎస్ ఏ ప్రోగ్రాం ఫ్లాగ్ షిప్ కార్యకరం ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమం లో భాగముగా ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు సి.డి.పి .ఓ. వై సుజమాని అంగన్వాడీ కేంద్రమునకు కూల్ పెయింట్ చేపించి అంగన్వాడీ కేంద్ర పరిదిలో మొక్కలని నాటించడం జరిగినది. అనంతరం మానవహారం చేపట్టి ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో సెక్టార్ సూపర్వైసర్ పి.నాగలక్ష్మి దేవి , బి.సుబ్బలక్షుమ్మ, జె.శంకరమ్మ, పి.సునీత, నందలూరు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## మజ్జిగ పంపిణీ చేసిన ఆర్యవైశ్య, వర్తక సంఘాలు





పొన్నూరు మే 17. జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రత్యేక అధికారి కే .కన్నబాబు ప్రారంభించారు. పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ పొన్నూరు కార్యక్రమాలకు పట్టణ ప్రజలు సహకరించాలని గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ప్రదర్శన చేశారు. అనంతరం "బీట్ ద హీట్" ఎండ తీవ్రత నుండి కాపాడుకోండి కార్యక్రమంలో భాగంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక వ్యాపార వర్గాలు గుంటూరు బస్టాండ్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు కారుమూరి ప్రకాష్ తో పాటు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వార్డు సచివాలయ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఘనంగా తరంగా ర్యాలీ



ఏలేశ్వరం, మే 17, ( జనం రిపోర్టర్)కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఆపరేషన్ "సిందూర్ " విజయోత్సవము సందర్భంగా భారత త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ కృతజ్ఞత భావంతో శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో "తిరంగా ర్యాలీ" నిర్వహించడం జరిగింది.ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ నుండి బాలాజీ చౌక్ వరకు నిర్వహించిన ఈ 'తిరంగా ర్యాలీ' సందర్భంగా నియోజకవర్గంనకు చెందిన సైనికులను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజాని సన్మానించి గౌరవించారు. ముందుగాఆపరేషన్ సిందూర్ లో వీరమరణం పొందిన సైనికుడు మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జయహో భారత్. వందేమాతరం.భారత్ మాతాకీ జై. జైహింద్ నినాదాలు చెప్పడంతో అక్కడ ఉన్న వారంతా ఒక్కసారిగా దేశభక్తి భావంతో గట్టిగా నినాదాలు చెప్పారు. అనంతరం మండల కార్యాలయం నుండి 2000 మంది పైగా హాజరైన వివిధ వర్గాల చెందిన ప్రజలతో ఎమ్మెల్యే బాలాజీ చౌక్ కొరకు 'తిరంగా ర్యాలీ'నిర్వహించారు.ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నవవధువు నుదుట సింధూరం చెరిపేసిన పాకిస్తాన్ తీవ్రవాదులకు సింధూర పేరిట భారత త్రివిధ దళాలు గట్టిగా బుద్ధి చెప్పారు అన్నారు. భారత సైన్యం యొక్క సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసేలా ఆపరేషన్ సింధూర్ ద్వారా తెలిపారని. హిందుస్థాన్ బలం ఏంటో పాకిస్తాన్ కి కూడా మరోసారి తెలుసుకునేలా ఆపరేషన్ సింధూర్ చేసింది అన్నారు.త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలు, మహిళా సైనికులు చూపించిన తెగువ భారతజాతి ఎప్పటికీ గుర్తుంచుకొంటుంది అని అన్నారు. దేశం కోసం, దేశ భద్రత కోసం త్రివిధ దళాలు చూపిన పోరాట స్ఫూర్తిని భారతీయులందరూ ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు మరియు వివిధ వర్గాల చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కృష్ణారావు పాలెం లో 104 క్యాంపు...



చాట్రాయి,( జనం రిపోర్టర్ ) :ఏలూరు జిల్లా చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం గ్రామంలో శనివారం 104 క్యాంపు నిర్వహించారు.40 మందికి పరీక్షలు నిర్వహించి నెలవారి మందులు పంపిణీ చేసినట్లు చనుబండ వైద్యాధికారి డాక్టర్ బి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటల వరకు బయట తిరగరాదని లైట్ కలర్ దుస్తులు ధరించాలని, తలకు టోపీ లేదా రూమాలు కట్టుకొని ప్రయాణం చేయాలని. మంచినీళ్లు,మజ్జిగ ,ఓఆర్ఎస్ తాగాలని ముఖ్యంగా వృద్ధులు,పిల్లలు ఇంటి వద్దనే ఉండాలని డాక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. ఒళ్ళు నొప్పులు, తల నొప్పి, తల తిరగడం, వాంతులు గుండె దడ, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ కి చూపించు కోవాలని ఆయన తెలిపారు. 104 క్యాంపును కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింత గుంట్ల వెంకటేశ్వరరావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వేసవికాలం కాబట్టి అందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సరోజిని తిరుమలకుమారి ఆశా వర్కర్ కృష్ణకుమారి గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ ధనుర్బాంజనేయ స్వామి ఆలయంను దర్శించుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్...



రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం:మే 17.శనివారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ శ్రీ ధనుర్బాంజనేయ స్వామి వారి ఆలయంను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారిని దర్శించు కొని హనుమాన్ స్వాములకు బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రామగుండంలో



108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ద్వితీయ ప్రతిష్ఠాపన చేయబోతున్నట్లు తెలిపారు. దీనిద్వారా ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, భారతదేశం నలుమూలల ప్రజలు శ్రీ ధనుర్బాంజనేయ స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు. భక్తులంతా సమిష్టిగా పాల్గొని,ఈ దేవస్థానాన్ని దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచేలా చేయాలని కోరారు.అంతేగాక, రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు

## బెదిరింపులకు పాల్పడుతున్న విలేకరిపై పొన్నూరు పి.స్ లొఫిర్యాదు...




పొన్నూరు మే 17. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం పాత పొన్నూరు కు చెందిన ఓ ఛానల్ విలేకరిపై శనివారం పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్లో బాధితుడు నక్కల రవికుమార్ ఫిర్యాదు చేశాడు. బాధితుడు మీడియాతో మాట్లాడుతూ సంబంధిత విలేఖరి అకారణంగా బెదిరింపు ధోరణిలకు పాల్పడుతూ మద్యం సేవించడానికి డబ్బులు అడుగుతూ ఇవ్వనందుకు దాడి చేయడంతో పాటు నానా దుర్భాషలాడి కేసుల్లో ఇరికిస్తాను పోలీసులందరూ తెలుసు అని బెదిరింపుల కు పాల్పడుతూ ఆ ప్రాంత యువకులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటాడు. నక్కల రవికుమార్ ను ఈ పందాలోని బెదిరించిన నేపథ్యంలో తన కుటుంబ సభ్యులతో కలిసి పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశాడు. పట్టణ ఎస్ఐ శ్రీహరి ఫిర్యాదు స్వీకరించి విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. లిలిమద్యం వ్యసనానికి అలవాటు పడి యువకులను డబ్బుల కోసం వేధిస్తూ ఇవ్వని వారిపై దాడి చేయడంతో పాటు కేసుల్లో ఇరికిస్తానని బెదిరింపు ధోరణిలోకి దిగుతున్న విలేకరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు తల్లిదండ్రులు కోరారు.

## శంకర్ పల్లి లో శంకర్‌పల్లి మున్సిపల్ అధ్వర్యంలో తిరంగ విజయోత్సవ ర్యాలీ తీయడం జరిగింది





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్పల్లి జనం రిపోర్టర్:ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత సాయుధ దళాలకు దేశ ప్రజలంతా ఏకమై కృతజ్ఞతలు చెబుతున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని తిరంగా బైక్ ర్యాలీ తీయడం జరిగింది ఇ కార్యక్రమ్ లో నాయకులు సతీష్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు లోకేష్, కిరణ్ గౌడ్, శశి కిరణ్, జగదీష్, సాయి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలీసెట్ లో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన శశి వెంకట కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, మే 17, ( జనం రిపోర్టర్)శంఖవరం మండలం కొంతంగి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బద్ది లోవరాజు కుమారుడు శశి వెంకట్ ఇటీవల జరిగిన పదో తరగతి సీబీస్ పరీక్షల్లో 484/500 మార్కులు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు, పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్



టెస్టులో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా శశి వెంకట్ ను కొంతంగి లో వారి ఇంటికి వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా శశి వెంకట్ ను శాలువ తో సన్మానించారు .రాష్ట్రస్థాయిలో ర్యాంకుల సాధించడం అద్భుతమైన విషయమని ఎమ్మెల్యే అన్నారు.ఇదే స్ఫూర్తితో ఉన్నత స్థాయి విద్యాభ్యాసం కొనసాగించాలని, జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని కోరుకుంటున్నాను అని శశి వెంకట్ తో ఎమ్మెల్యే అన్నారు.. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు

## ఏలేశ్వరంలో ఘనంగా తరంగా ర్యాలీ
## ఆపరేషన్ సిందూర్ లో వీరమరణం పొందిన సైనికుడు
## మురళి నాయక్కు నివాళులర్పించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, జనం రిపోర్టర్:కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఆపరేషన్ "సిందూర్ " విజయోత్సవము సందర్భంగా భారత త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ కృతజ్ఞత భావంతో శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో "తిరంగా ర్యాలీ" నిర్వహించడం జరిగింది.ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ నుండి బాలాజీ చౌక్ వరకు నిర్వహించిన ఈ 'తిరంగా ర్యాలీ' సందర్భంగా నియోజకవర్గంనకు చెందిన సైనికులను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజాని సన్మానించి గౌరవించారు. ముందుగాఆపరేషన్ సిందూర్ లో వీరమరణం పొందిన సైనికుడు మురళి నాయక్ చిత్రపటానికి




పూలమాలవేసి ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జయహో భారత్. వందేమాతరం.భారత్ మాతాకీ జై. జైహింద్ నినాదాలు చెప్పడంతో అక్కడ ఉన్న వారంతా ఒక్కసారిగా దేశభక్తి భావంతో గట్టిగా నినాదాలు చెప్పారు. అనంతరం మండల కార్యాలయం నుండి 2000 మంది పైగా హాజరైన వివిధ వర్గాల చెందిన ప్రజలతో ఎమ్మెల్యే బాలాజీ చౌక్ కొరకు 'తిరంగా ర్యాలీ'నిర్వహించారు.ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నవవధువు నుదుట సింధూరం చెరిపేసిన పాకిస్తాన్ తీవ్రవాదులకు సింధూర పేరిట భారత త్రివిధ దళాలు గట్టిగా బుద్ధి చెప్పారు అన్నారు. భారత సైన్యం యొక్క సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసేలా ఆపరేషన్ సింధూర్ ద్వారా తెలిపారని. హిందుస్థాన్ బలం ఏంటో పాకిస్తాన్ కి కూడా మరోసారి తెలుసుకునేలా ఆపరేషన్ సింధూర్ చేసింది అన్నారు.త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలు, మహిళా సైనికులు చూపించిన తెగువ భారతజాతి ఎప్పటికీ గుర్తుంచుకొంటుంది అని అన్నారు. దేశం కోసం, దేశ భద్రత కోసం త్రివిధ దళాలు చూపిన పోరాట స్ఫూర్తిని భారతీయులందరూ ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు మరియు వివిధ వర్గాల చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరమరణం పొందిన వీరజవానుకు జోహర్లు




రేపల్లె జనం రిపోర్టర్:వీరమరణం పొందిన జవాన్ ఎం మురళి నాయక్ కు సెల్యూట్ చేస్తూలి జోహార్లు, నివాళులర్పించిన తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీవోలి నర్రా నాగలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికులలి క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణలి లిఎంపీటీసీ నాజర్ ఖాన్లిసైనికులు నిర్వహించిన ఆపరేషన్ సింధూ( విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో శనివారం మాజీ సైనికులు మరియు అధికారులు, పాల్గొని మాట్లాడుతూ మన ఇండియా మన దేశం అనే నినాదంతో సరిహద్దుల్లో ఉన్న వీర సైనికులు ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి పాకిస్తాన్ తో యుద్ధం చేసిన మన దేశ సైనికులు అందరికీ ప్రజలందరూ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ మీదగా తాసిల్దార్ కార్యాలయం దగ్గర మానవహారం నిర్వహించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖ అధికారులు, మాజీ ఆర్మీ సైనికులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఉగ్రవాదంపై ఆపరేషన్ సింధూర్




రేపల్లె జనం రిపోర్టర్:పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయటానికి భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టడం జరిగిందని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. పట్టణంలో శనివారం ఆపరేషన్స్ సింధూర్ విజయోత్సవ ర్యాలీని కూటమి ప్రభుత్వ నాయకులు నిర్వహించారు. ఈ మేరకు ఎన్టీఆర్, నెహ్రూ సర్కిల్ నుండి భారీ ర్యాలీని ప్రారంభించి తాలూకా ఆఫీసు సెంటర్ మీదుగా రింగ్ రోడ్డు వరకు వెళ్లి అక్కడ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, జోహార్ అమరవీరులకు, ప్రధాని మోదీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడుల నేపథ్యంలో భారతదేశ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ శత్రుదేశాల వెన్నులో వణుకు పుట్టించింది అన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలు టెక్నాలజీ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది అన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారత దేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సింధూర్ ద్వారా తెలిసిందన్నారు. మన దేశానికి చెందిన అత్యంత శక్తివంతమైన మిస్సయిల్స్ చూపించిన ప్రతిభ పట్ల దేశ పౌరులందరూ హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ మేరకు యుద్ధంలో మరణించిన వీర సైనికులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఏలేశ్వరంలో ఘనంగా తరంగా ర్యాలీ
## ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన సైనికుడు
## మురళి నాయక్కు నివాళులర్పించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా






ఏలేశ్వరం, మే 17, ( జనం రిపోర్టర్)కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఆపరేషన్ "సిందూర్ " విజయోత్సవము సందర్భంగా భారత త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ కృతజ్ఞత భావంతో శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో "తిరంగా ర్యాలీ" నిర్వహించడం జరిగింది.ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ నుండి బాలాజీ చౌక్ వరకు నిర్వహించిన ఈ 'తిరంగా ర్యాలీ' సందర్భంగా నియోజకవర్గంనకు చెందిన సైనికులను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజాని సన్మానించి గౌరవించారు. ముందుగాఆపరేషన్ సిందూర్ లో వీరమరణం పొందిన సైనికుడు మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జయహో భారత్. వందేమాతరం.భారత్ మాతాకీ జై. జైహింద్ నినాదాలు చెప్పడంతో అక్కడ ఉన్న వారంతా ఒక్కసారిగా దేశభక్తి భావంతో గట్టిగా నినాదాలు చెప్పారు. అనంతరం మండల కార్యాలయం నుండి 2000 మంది పైగా హాజరైన వివిధ వర్గాల చెందిన ప్రజలతో ఎమ్మెల్యే బాలాజీ చౌక్ కొరకు 'తిరంగా ర్యాలీ'నిర్వహించారు.ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నవవధువు నుదుట సింధూరం చెరిపేసిన పాకిస్తాన్ తీవ్రవాదులకు సింధూర పేరిట భారత త్రివిధ దళాలు గట్టిగా బుద్ధి చెప్పారు అన్నారు. భారత సైన్యం యొక్క సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసేలా ఆపరేషన్ సింధూర్ ద్వారా తెలిపారని. హిందుస్థాన్ బలం ఏంటో పాకిస్తాన్ కి కూడా మరోసారి తెలుసుకునేలా ఆపరేషన్ సింధూర్ చేసింది అన్నారు.త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలు, మహిళా సైనికులు చూపించిన తెగువ భారతజాతి ఎప్పటికీ గుర్తుంచుకొంటుంది అని అన్నారు. దేశం కోసం, దేశ భద్రత కోసం త్రివిధ దళాలు చూపిన పోరాట స్ఫూర్తిని భారతీయులందరూ ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు మరియు వివిధ వర్గాల చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి పరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు
## అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లుగా సుపరిపాలన

స్వచ్ఛ భారత్ - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి






గుంటూరు జనం రిపోర్టర్:గత ఐదేళ్ల వైసీపీ దుర్మార్గ పాలన నుంచి విముక్తి పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , జననేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమ పారదర్శక , జవాబుదారీ పాలనతో సర్వతో ముఖాభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అయన తెలిపారు. స్వచ్ఛ భారత్ , స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం 22 వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసరావుతోటలో అధికారులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక సిబ్బందితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ప్రదర్శించారు. ఈ సందర్బంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందన్నారు. ప్రతీ నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా జరిగిన ర్యాలీలో అధికారులు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైనా స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్లో డాక్టర్ లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు షేక్ ఆదం , చింతకాయల సాయి , బియ్యం శ్రీను , ప్రసాద్ , ఖాసీం , బీజేపీ నాయకులు అప్పిశెట్టి రంగా , జూపూడి భవాని , నోడల్ ఆఫీసర్ చెన్నంశెట్టి లీలకుమారి , సానిటరీ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి , సచివాలయం సిబ్బంది వరలక్ష్మి , లింగయ్య, ప్రభు , దివ్య , బ్రాహ్మణి , అనూష, మౌనిక, జాన్ వేస్లీ, తిరుపతమ్మ , సుజాత , సుహాసిని , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తంగేళ్ళమూడి గ్రామ సర్పంచ్ కిషోర్ మృతి.



పొన్నూరు మే 17 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తంగళ్ళమూడి గ్రామ వైయస్సార్సీపి సర్పంచ్ జిల్లెళ్లమూడి కిషోర్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందిన కిషోర్ పార్థివదేహాన్ని గ్రామ ప్రజలు సందర్శించి నివాళులర్పించారు. జిల్లెళ్ల నూడి మూడి కిషోర్ మృతికి పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. కిషోర్ మృతి తీరని పార్టీకి తీరని లోటని ఆయన వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులకు అంబటి మురళి తన సంతాపాన్ని తెలిపారు.

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని అభినందించిన
## భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి



ఎటపాక జనం రిపోర్టర్: మే 5 నుంచి 12 వరకు ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించినందుకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారుడు మోడెం వంశి ని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ గారు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి గారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి భారతదేశము యొక్క ఖ్యాతిని వినువీధులలో, ప్రకాశింప చేసిన, ఆదివాసి జాతి రత్నం, మోడెం వంశీని అభినందించడం జరిగింది. అంతేకాకుండా మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుంచి ఒక ఆదివాసి గిరిజన యువకుడు ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పతకాలు సాధించడం భద్రాచలం డివిజనకే గర్వకారణం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది యువతకు స్ఫూర్తినిచ్చే గొప్ప విషయం అని కూడా తెలిపారు.తను కుడా ఒకప్పుడు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించాను అని చెప్పి, తన తమ్ముడు కూడా జూడో లో స్టేట్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం గుర్తు చేశారు.అప్పట్లో మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందక క్రీడలను విడిచిపెట్టాము అని గతం తెలియ చేశారు.కానీ మోడెం వంశీ కి భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు వెన్నంటి ఉండి తనను ఈ స్థాయికి తీసుకుని వచ్చినందుకు సభ్యులను ప్రత్యేకంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, వైద్యులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్రావు, పామరాజు తిరుమల్ రావు, సాధన పల్లి సతీష్, డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ గుగులోతు శోభ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మర్లవాడలో అట్టహాసంగా వీర గంధాలు



చొప్పదండిజనం రిపోర్టర్: చొప్పదండి పట్టణంలోని మర్లవాడలో శ్రీ మహంకాళి బీరప్ప కమరావతి కళ్యాణ మహెూత్సవ పండుగలో భాగంగా శనివారం రోజున గంగ బోనం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా బీరన్న పూజారులు వీర గంధాలు పూయడం జరిగింది.వీర గంధాల వేషధారణతో కత్తి సాము ప్రదర్శనలతో ఈరన్న పూజారులు చూపరులను అబ్బురపరచారు.కార్యక్రమంలో పిల్లలు పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరదన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బందెల



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్: హన్మకొండ:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శుభాకాంక్షలు తెలిపారు.శనివారం హన్మకొండలోని వరద రాజేశ్వర్ రావు నివాసంలో రాజభద్రయ్య బర్త్ డే కేక్ కట్ చేసి,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ వరదన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీకి ఆయన సేవలు మరెన్నో కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బొజ్జ సమ్మయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి, మల్లం కుమార్, అంకెశ్వరపు సురేందర్, శ్యామ్, బొడ్డు ప్రసాద్, చింత దేవేందర్, ఆధరసాని శివాజీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి ఎర్రగట్టు దేవస్థానం
## కిట్స్ కాలేజ్ ముందు అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వాధికారుల దృష్టికీ



హసన్ పర్తి మండలంజనం రిపోర్టర్: హసన్ పర్తి పవిత్ర దేవస్థానం ముందుభాగంలో, కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అనుమతులు లేకుండా రేకుల షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఈ విషయాన్ని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఈ రోజు డిప్యూటీ కమిషనర్ కి ఫోటోలతో సహా సమర్పించారుఈ నిర్మాణం బఫర్ జోన్లో జరుగుతుండటంతో,అక్కడ ఎలాంటి నిర్మాణాలు జరగకూడదని కమిషనర్ ని కోరినట్టు తెలిపారు.గతంలో ఇచ్చిన అనుమతులను సమీక్షించి,అవసరమైతే ఆ నిర్మాణాలను తొలగించాలని విజ్ఞప్తి




చేశారు.అయినా కూడా కొందరు వ్యక్తులు పోల్స్ పాతి షెడ్డు నిర్మాణం కొనసాగించారు.ఈ విషయాన్ని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ అధికారులకు తెలియజేయగా వారు స్పందించి పోల్స్ తొలగించారు.అయినప్పటికీ, ఈ రోజు మళ్లీ వారు నిర్మాణం ప్రారంభించగా స్థానికులు ప్రతిఘటించారు.పవిత్ర దేవస్థానానికి భౌగోళిక పరిరక్షణ కల్పించేందుకుఈ విషయంలో అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# పెందుర్తి 163 సర్వే నెంబర్ లో చెరువు కబ్జా
# గతంలో ప్రజా ఉపయోగల కోసం అభివృద్ధి చేస్తామన్న చెరువు ఇదే



## రెవెన్యూ అధికారులకు, అధికారపార్టీ నాయకులకు భారీగానే ముడుపులు అందాయని విమర్శ
## కలెక్టర్ ఆఫీస్ లో ప్రజా సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధి ఏది?
## టిడిపి ప్రభుత్వంలో మాత్రమే కబ్జాదారులకు అండదండలు అని స్థానికుల విమర్శ

తీర భూమి ప్రధాన ప్రతినిధిజనం రిపోర్టర్: పెందుర్తి మండలం సుజాతనగర్ ప్రాంతంలోని కార్మిక నగర్ 163 సర్వే నెంబర్ లో భూకబ్జాలకు అదుపు లేకుండా పోతుంది . ఇక్కడ ఉన్న చెరువు ప్రాంతం రెవెన్యూ భూమి కావడంతో జీవీఎంసీ పూర్తిగా పట్టించుకోవడం మానేసింది. రెవెన్యూ భూమిని కాపాడ వలసిన పెందుర్తి మండల రెవెన్యూ కార్యాలయం అధికారులు పూర్తిగా చేతులెత్తేశారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలంలో కార్మిక నగర్ చెరువులో ఒక్క అంగుళం కూడా కబ్జాకు గురి కాలేదు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి సుమారు నాలుగు కోట్ల రూపాయలు నిధులు కేటాయించి చెరువును ప్రక్షాళన చేసి, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, మధ్యలో నీరు నిలవ ఉంచితే చుట్టూ ఉన్న ప్రాంతవాసులకు భూగర్భ జలాలు ఉపయోగపడతాయని ఆలోచనతో గత ప్రభుత్వంలోనే కొంత సొమ్ము ఖర్చుపెట్టి పూడికలు తీయించి, హద్దులు వేయించారు. పూడిక తీసిన వెంటనే చెరువు ప్రాంతం అంతా చదును చేయడంతో కబ్జాదారుల కళ్ళు పడ్డాయి. ఒకేసారి వందల కొలది స్థానికేతరులు వచ్చి తాళ్లు కట్టే పందిర్లు వేశారు. రెవెన్యూ తహసిల్దారు పెద్దగా పట్టించుకోలేదు, పత్రికలలో వార్తలు వచ్చేసరికి గతం లో ఉన్న విశాఖపట్నం ఆర్టీవో హుస్సేన్ కబ్జాదారులతో మాట్లాడి మీకు నివాసాలు లేని వాళ్ళు ఎవరైనా ఉంటే అప్లికేషన్లు, ఆధార్ కార్డులు ఇవ్వండి. మీకు మరో దగ్గర నివాసాలు ఏర్పాటు చేస్తాము. కానీ ఈ స్థలాన్ని పూర్తిగా విడిచి పెట్టాలని, ఖాళీ చేయాలని హెచ్చరించారు. అప్పటికి కూడా రెవిన్యూ ఆఫీసులో చలనం రాలేదు. అంతలోనే ఎలక్షన్లు వచ్చాయి. కొత్త ప్రభుత్వం వచ్చింది. కబ్జాదారులకు మరింత ధైర్యం వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే భూ కబ్జాలకు తావే లేదని, ప్రభుత్వం వారు భూమిని కబ్జా చేసిన వాళ్లను అరెస్టులు చేస్తామని ఊకదంపుడు ప్రసంగాలు చేస్తుంటారు. కానీ చర్యలు శూన్యం ఇదే చెరువు కబ్జాపై కలెక్టర్ ఆఫీస్ లోను, రెవెన్యూ కార్యాలయంలోనూ, పదుల కొలది ఫిర్యాదులు ఉన్నప్పటికీ ఎందుకు ప్రభుత్వాధికారులు పట్టించుకోలేదు అన్నది ప్రశ్నగానే మిగిలిపోతుంది. ఏది ఏమైనప్పటికీ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే అండదండలతో ఈ కబ్జా కొనసాగుతుందనేది స్థానికులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కబ్జా చేసిన స్థలాలను పూర్తి నివాసాలుగా షెడ్లు నిర్మిస్తుంటే రెవెన్యూ అధికారులకు ఛీమకుట్టినట్టు కూడా లేదు. ఈ నిర్మాణాల కోసం పెందుర్తి తహసిల్దార్ కు, స్థానిక అధికార పార్టీ నాయకులకు భారీగానే ముడుపులందుతున్నా యి అని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కళ్ళ ముందు ఒకేసారి ఎకరాల స్థలము కబ్జా చేసి నిర్మాణాలు చేస్తుంటే రెవెన్యూ అధికారులకు, అధికార పార్టీ నాయకులకు ఎందుకు కనిపించలేదు అన్నది ప్రధాన ప్రశ్న. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ము కోసం ఏర్పాటు చేసిన ( పిజిఆర్ఎస్) లో సుమారు పది ఫిర్యాదులకు పైగా ఈ సమస్యపై ప్రజలు అడిగినప్పటికీ ఏ ఒక్కరికి ఏ రకంగా సమాధానం రాలేదు అని ఫిర్యాదుదారులు పీజిఆర్ఎస్ పై పెదవి విరుస్తున్నారు. సాక్షాత్తు జిల్లా మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్ ఆఫీస్ లో వచ్చిన ఫిర్యాదుకు కూడా పరిష్కారం రాకపోతే చిన్న చిన్న సమస్యల కోసం వచ్చిన ఫిర్యాదులు



ఎలా పరిష్కరిస్తారని అధికారులే ఆలోచన చేసుకోవాలి. పెందుర్తి రెవెన్యూలో ప్రభుత్వ భూమి కబ్జాల విషయంలో తహసీల్దారు పూర్తిగా సహకరిస్తున్నారని స్థానికులలో భారీగానే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు , అధికార పార్టీ నాయకులు కలిసి నిర్ణయం తీసుకొని పీజీఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం చూపిస్తూ, ఇలాంటి భూకబ్జాలకు చెక్ పెట్టాలని ఇలాంటి ప్రభుత్వ స్థలాలను ప్రజా ఉపయోగాలు కోసం ఉపయోగించాలని, స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com